తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ. జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
14 అక్టోబర్ 2026
పేజీలు - 12

## పోలీసులపై దాడి కేసులో
# 20 మంది నిందితుల అరెస్ట్

- గంజాయి కేసు దర్యాప్తుకు వెళ్లిన పోలీసులపై రాళ్లు, కర్రలతో దాడి
- ఐదుగురు పోలీసులకు గాయాలు..
- ప్రభుత్వ పోలీసు వాహనం ధ్వంసం



సిరికొండ అక్టోబర్ 13 (జనంసాక్షి) : పోలీసుల విధులకు ఆటంకం కలిగించినా, దాడులకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవు జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. సిరికొండ పోలిస్ స్టేషన్ లో విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడి చేసి, వారిని నిర్బంధించి, ప్రభుత్వ పోలీసు వాహనాన్ని ధ్వంసం చేసిన ఘటనలో 20 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.

వార్త మెయిన్ 7లో

## కాసం షాపింగ్ మాల్‌లో చిన్నారి బంగారం చోరీ!






- రూ.50 వేల విలువైన బంగారు బిళ్ల అపహరణ?
- చిన్నారి మెడలోని తాడును కత్తితో కోసిన వైనం..
- మెడపై గాయం.. భూపాలపల్లి పోలీసులకు ఫిర్యాదు..

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో ఇటీవలే ప్రారంభమైన కాసం షాపింగ్ మాల్‌లో చిన్నారి బంగారం మాయమైన ఘటన కలకలం రేపింది. పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కొత్త బట్టలు కొనుగోలు చేసేందుకు వెళ్లిన ఓ ఉద్యోగి కుటుంబానికి చేదు అనుభవం ఎదురైంది. సుమారు రూ.50 వేల విలువైన బంగారు బిళ్లను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు బాధిత కుటుంబం అనుమానం వ్యక్తం చేస్తోంది. ఈ ఘటనపై మంగళవారం భూపాలపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వార్త మెయిన్ 3లో

## హల్దీ వేడుకలో సంతోషంగా గడిపి..
# తెల్లవారుజామున గుండెపోటుతో మృతి

- కూతురు పెళ్లి చూడకుండానే తండ్రి మరణం

నిర్మల్ బ్యూరో, అక్టోబర్ 13 (జనంసాక్షి) : కూతురి పెళ్లిని ఘనంగా జరిపించి, అత్తవారింటికి సాగనంపాలనుకున్న ఆ తండ్రి కలలు కలలయ్యాయి. పెళ్లికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, హల్దీ వేడుకలో కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపిన ఆయన.. తెల్లవారుజామున గుండెపోటుతో కన్నుమూశాడు.

వార్త మెయిన్ 7లో



## ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్, రిజిస్ట్రేషన్ మేళా

- జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ధర్మేంద్ర



మహబూబాబాద్,అక్టోబర్ 13(జనం సాక్షి): తెలంగాణ రాష్ట్ర ఆహార పరిరక్షణ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకుల (ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు) కోసం ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ , రిజిస్ట్రేషన్ మేళా ను ఈ నెల 14 న నిర్వహిస్తున్నామని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ధర్మేంద్ర ఒక ప్రకటన లో తెలిపారు. ఈ మేళాను జిల్లా కలెక్టరేట్ లోని ఫుడ్ ఇన్స్పెక్టర్ కార్యాలయము నందు, ఉదయం 11.00 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నమని తెలిపారు. ఆహార వ్యాపార నిర్వాహకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎఫ్ఎస్-ఎస్ఏఐ లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు పొందడం లేదా రెన్యువల్ చేసుకోవాలని సూచిస్తున్నామరు. ఇతర వివరాల కొరకు 9000284353 సంప్రదించాలని తెలిపారు.

## ప్రతి గ్రామంలో ఉపాధి పనులు
# విస్తృతంగా చేపట్టాలి

- జడ్పీ సీఈవో వసంత



నల్లబెల్లి, అక్టోబర్ 13 (జనంసాక్షి): ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టి ఎక్కువ మంది కూలీలకు పని కల్పించాలని జడ్పీ సీఈవో వసంత సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొని గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి, జల సంరక్షణ పనులపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ వి బి.జి. రామ్ జీ పథకం కింద ప్రతి గ్రామంలో లక్ష్యానికి అనుగుణంగా 40 నుంచి 50 వరకు ఉపాధి పనులు చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏలు, టీఏలు సమన్వయంతో పనిచేసి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ప్రతి గ్రామంలో జలశ్రీ ఫామ్‌పాండ్స్, మ్యాజిక్ సోక్‌పిట్స్, కమ్యూనిటీ సోక్‌పిట్స్, రూఫ్‌టాప్ రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అలాగే మురుగునీటి కాలువల చివరలో సోక్‌పిట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో నీటి కొరత తలెత్తకుండా వర్షపు నీటిని ఒడిసిపట్టే పనులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. నీటి సంరక్షణ నిర్మాణాలను ప్రణాళికాబద్ధంగా చేపట్టి, ప్రతి గ్రామంలో అవసరమైన పనులు పూర్తి చేసేలా క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రమణారెడ్డి, ఎంపీవో రవి, ఏపీవో వెంకటనారాయణ, ఎఫ్ఏలు, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నెరడిగొండ అక్టోబర్13 (జనంసాక్షి):** కేసీఆర్ పాలనలో పల్లెల అభివృద్ధికి పెద్దపీట వేసి, తెలంగాణ గ్రామీణ ప్రగతికి కొత్త దిశ చూపిన బీఆర్ఎస్ ప్రభుత్వంమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. మండలంలోని కుంటాల కే,చిన్న బుగ్గారాం సర్పంచ్లు రాథోడ్ సావిత్ర బాయి, జాదవ్ ఉజ్వల, ఉప సర్పంచ్ సుజాతల ఆధ్వర్యంలో మంగళవారం రోజున గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) పాలనలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత లభించిందని పేర్కొన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామాల అభివృద్ధి ,రైతుల సంక్షేమం ,పేద ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు అనేక కార్యక్రమాలు రైతుబంధు, రైతుబీమా, మిషన్ భగీరథ, పల్లె ప్రగతి వంటి కార్యక్రమాల ద్వారా వ్యవసాయం ,తాగునీటి సరఫరా,గ్రామీణ పారిశుద్ధ్యం,మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారించారని పేర్కొన్నారు. కుంటాల,బుగ్గారాం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం కావడం సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ గ్రామాల సర్పంచులు , బీఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు మండల ఎంపీడీఓ,ఎంపిఓ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వేతో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్ 13,(జనంసాక్షి )** భూముల రీ సర్వే ద్వారా రైతుల భూ సమస్యలను పరిష్కరించడంతో పాటు, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం తానూరులో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులను సర్వే పురోగతి, చేపడుతున్న చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే నిర్వహించే ముందు సంబంధిత రైతులందరికీ ముందస్తుగా సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహిస్తూ, ఎలాంటి వివాదాలకు తావులేకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. సర్వే బృందంలోని సిబ్బంది అందరూ విధిగా పాల్గొని, నిర్దేశించిన గడువులోగా రీ సర్వేను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం రైతులతో మాట్లాడిన కలెక్టర్, భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం భూముల సర్వే, రీ సర్వే ప్రక్రియను చేపడుతోందని తెలిపారు. సర్వే సమయంలో సంబంధిత భూముల రైతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, తమ భూములకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలియజేయాలని సూచించారు. రీ సర్వే ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా పూర్తయ్యేందుకు రైతులు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ మహేంద్రనాథ్, సర్వేయర్ కిషన్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫార్మ్ పాండ్స్ నిర్మాణంతో రైతులకు ఎంతో ప్రయోజనం

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వీబీజీ రామ్ జీ పథకం కింద చేపట్టిన పనుల తనిఖీ



**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 13 ( జనం సాక్షి ) :** ఉద్యానవన పంటలతో పాటు ఇతర పంటల సాగుకు నీటి కొరత లేకుండా పొలాల్లో చిన్న నీటి నిల్వ చెరువులైన ఫార్మ్ పాండ్స్ నిర్మించడం వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. ఘన్‌పూర్ (స్టేషన్) మండలం, రంగరా యగూడెం గ్రామంలో వీబీజీ రామ్ జీ పథకం కింద చేపట్టిన ఫార్మ్ పాండ్స్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫార్మ్ పాండ్స్ నిర్మాణం ప్రభుత్వ స్థలంలో చేపడుతున్నారా, లేదా రైతుల సొంత భూముల్లో చేపడుతున్నారా అనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులకు రోజువారీగా ఎంత మంది కూలీలు హాజరవుతున్నారు, వారికి రోజుకు ఎంత కూలి లభిస్తుంది అనే వివరాలను ఆరా తీశారు. గ్రామానికి చెందిన రైతు ఎల్లగౌడ్ తన పొలంలో ఫార్మ్ పాండ్ నిర్మించగా, ఆయనకు ఎన్ని ఎకరాల భూమి ఉందనే వివరాల గురించి ఆరా తీశారు. ఫార్మ్ పాండ్ నిర్మాణం వల్ల కలిగిన ప్రయోజనాలను రైతును అడిగి తెలుసుకున్నారు. తన బోరులో సరిపడానీరు అందుబాటులో ఉందని, బావిలో నీటి కొరత లేకపోవడంతో పాటు నీటి మట్టం కూడా పెరిగిందని రైతు, కలెక్టర్‌కు వివరించారు. తన భూమిలో వరి పంట సాగు చేస్తున్న ట్లు తెలిపారు. పండించిన ధాన్యాన్ని ఎక్కడ విక్రయిస్తున్నారని కలెక్టర్ అడగగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తున్నట్లు రైతు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత కొలతల ప్రకారం పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఫార్మ్ పాండ్స్ తవ్వకాల ద్వారా వెలువడే మట్టిని గుంతలకు దూరంగా వేయాలని కూలీలకు సూచించారు. మట్టిని గుంతలకు సమీపంలో వేస్తే వర్షాల సమయంలో తిరిగి గుంతల్లోకి చేరే అవకాశం ఉంటుందని తెలిపారు. ఫార్మ్ పాండ్స్ నిర్మాణాలను అధికంగా రైతుల పొలాల్లో చేపట్టేం దుకు ప్రాధాన్యత ఇవ్వాలని, వాటి వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి సమస్యలు తలెత్తకుండా, వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలకు పని కల్పించి జీవనోపాది , కల్పించేందుకు ప్రభుత్వం వీబీజీ రామ్ జీ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. నీటి సంరక్షణలో ఫార్మ్ పాండ్స్ కీలకం గా ఉపయోగపడతాయని, వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా భూగర్భ జలాల పెరుగుదలకు, రైతులు పంటలు సాగు చేసుకునేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఫార్మ్ పాండ్స్ నిర్మాణ లక్ష్యాలను నిర్దేశిత సమయంలో సాధిం చేందుకు సంబంధిత అధికారులు మరింత కృషి చేయాలని స్పష్టం చేశారు.ఈ తనిఖీలో డీఆర్‌డీఓ భాస్కర్, అదనపు డీఆర్‌డీఓ పి సూరి, ఎంపీడీవో విజయ శ్రీ, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసినవారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- రజక రిజర్వేషన్ సమితి
- ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సంగెం రమేష్



**చెన్నారావుపేట, అక్టోబర్ 13 ( జనం సాక్షి):** ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసినవారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రజక రిజర్వేషన్ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సంగెం రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.మెదక్ జిల్లా కేంద్రంలో వెల్కమ్ బోర్డు దగ్గర గత నాలుగు సంవత్సరాల క్రితం వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసి రజక కులస్తులు అనేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. కొందరు వ్యక్తులు సహించలేక సోమవారం చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ముక్కలు ముక్కలుగా ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అహంకార దుండగులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల అధ్యక్షులు సంగెం రామచంద్రు, ప్రధాన కార్యదర్శి ఉప్పుల వీరస్వామి, మండల ఉపాధ్యక్షులు అరెల్లి కుమారస్వామి, రవి, సాంబయ్య, యాకయ్య, వెంకన్న, మర్రి రమేష్, రాజు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# సుబ్బక్కపల్లి ఎస్సీ కాలనీలో సెంట్రల్ లైటింగ్

## ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి కృష్ణా రెడ్డి



**టేకుమట్ల అక్టోబర్ 13 జనంసాక్షి** టేకుమట్ల మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపెల్లి కిరణ్ రావు ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, స్విచ్ ఆన్ చేసి సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించారు. కాలనీలో విద్యుత్ దీపాలు వెలగడంతో స్థానిక ప్రజలు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాచమల్ల సంపత్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తోట మొండయ్య ప్రధాన కార్యదర్శి రాచమల్ల రవీందర్ ఉపాధ్యక్షులు సముద్రాల తిరుపతి వార్డ్ మెంబర్ రేణికుంట్ల రమణకుమార్ రేణికుంట్ల రాములు రేణికుంట్ల సంపత్ రమేష్ భాస్కర్ కుమార్ అజయ్ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఆట స్థలం సిద్ధం

## పాత మగ్దంపురంలో బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు



**చెన్నారావుపేట, అక్టోబర్ 13( జనం సాక్షి ):** మండల పరిధిలోని పాత మగ్దంపురం గ్రామంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు. ఇందులో భాగంగా మంగళవారం స్థానిక సర్పంచ్ ననుమాస కరుణాకర్, ఉప సర్పంచ్ అలువాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో డోజర్ సహాయంతో బతుకమ్మ ఆట స్థలాన్ని శుభ్రం చేయించారు. పండుగ సందర్భంగా మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు వీలుగా స్థలాన్ని చదును చేసి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణ కుమారి, కారోబార్ సాంబయ్య, వార్డు సభ్యురాలు జన్ను రమేష్, హసీనా బొత్త, కాలె, తదితరులు పాల్గొన్నారు.

# ధైర్యంగా ముందుకు వచ్చే వారే ఆపద మిత్రులు

### మామునూర్ ఫోర్త్ బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాసరావు



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 13 (జనం సాక్షి)** విపత్తులు సంభవించినప్పుడు సమాజంలోని తోటి వారిని కాపాడటం కోసం ధైర్యంగా ముందుకు వచ్చే వారే నిజమైన ఆపదమిత్రులని, ప్రజల ప్రాణాలను రక్షించడమే ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యమని కమాండెంట్ ఎన్.వి.ఎస్. శ్రీనివాసరావు తెలిపారు. 'యువ ఆపదమిత్ర' స్కీమ్‌లో భాగంగా 3వ బ్యాచ్ వరంగల్‌కు చెందిన మొత్తం 373 మంది ఎన్‌సీసీ క్యాడెట్లకు వివిధ రకాల విపత్తుల నిర్వహణపై అందించిన 7 రోజులపాటు నిష్ణాతులైన ఎస్డిఆర్ఎఫ్ శిక్షకులచే ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఈ రోజు విజయవంతంగా ముగిసింది.ఈ శిక్షణలో క్యాడెట్లకు కేవలం థియరీ క్లాసులకే పరిమితం కాకుండా, అత్యవసర సమయాల్లో ప్రాణాలు నిలిపే అంశాలపై పూర్తిస్థాయి ప్రయోగాత్మక శిక్షణ ఇచ్చారు.ఫస్ట్ ఎయిడ్ , సి.పి.ఆర్, బేసిక్ లైఫ్ సపోర్ట్, సి.పి.ఆర్ మరియు రక్తస్రావ నివారణ (కంట్రోల్ బ్లీడింగ్ ) పద్ధతులు.ఎముకలు, కండరాల గాయాలైనప్పుడు (మస్క్యులోస్కెలెటల్ ఇంజరీస్ ) తీసుకోవాల్సిన తక్షణ జాగ్రత్తలు. అగ్ని ప్రమాదాల నివారణ: ఫైర్ డిపార్ట్‌మెంట్‌తో కలిసి అగ్ని ప్రమాదాల సమయంలో స్పందించే విధానం. రోప్ రెస్క్యూ భవనాలలో చిక్కుకున్న వ్యక్తులను తాళ్ల (రోప్స్) సహాయంతో సురక్షితంగా బయటకు తీసుకువచ్చే రెస్క్యూ పద్ధతులు.ఈ 7 రోజుల శిక్షణ ద్వారా ఎన్‌సీసీ క్యాడెట్లు భవిష్యత్తులో ఎలాంటి విపత్తునైనా ధైర్యంగా ఎదుర్కొని, సమాజానికి అండగా నిలబడగలరని అధికారులు ధీమా వ్యక్తం చేశారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న క్యాడెట్లను కమాండెంట్ ఎన్.వి.ఎస్. శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమం లో ఎస్డిఆర్ఎఫ్ ఆర్ఐ రవి, ఆర్ఎస్ఐ శ్రీను, ఎన్సిసి అధికారులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల సర్టిఫికెట్లను పారదర్శకంగా పరిశీలించాలి

### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 13 (జనం సాక్షి)** :హనుమకొండ జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ల భర్తీ కోసం ఇటీవల వెలువడిన ప్రకటన ఆధారంగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న మహిళా అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్స్ పరిశీలన మంగళవారం హనుమకొండ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ లో గుండ్లసింగారం -3 కి సంబంధించిన అభ్యర్థుల సర్టిఫికెట్స్ ను అధికారులు పరిశీలిస్తుండగా ఆ ప్రక్రియను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పరిశీలించారు. కేఎల్ఎన్ రెడ్డి కాలనీ లో ఉన్న ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ను సందర్శించి దరఖాస్తు సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. అభ్యర్థులసర్టిఫికెట్స్ పరిశీలనలో అధికారులు పారదర్శకత, నిబంధనల ప్రకారం అర్హత ప్రమాణాలు పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా హనుమకొండ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో, జిల్లా సంక్షేమ అధికారి ఎం. విశ్వజ మాట్లాడుతూ.. 19 పోస్టులకు గాను 953దరఖాస్తులు వచ్చాయని నిబంధనల ప్రకారం పరిశీలిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి చెరువు అవుట్ ఫాల్ రెగ్యులేటర్ పనులను వేగవంతం చేయాలి

### కాపువాడలో నాలా విస్తరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 13 (జనం సాక్షి)** :భద్రకాళి చెరువు వరద నీటి అవుట్ ఫాల్ రెగ్యులేటర్ పనులను వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.మంగళవారం హనుమకొండలోని కాపువాడలో భద్రకాళి చెరువు కట్ట వద్ద చేపట్టిన నాలా విస్తరణ పనులను, భూ సేకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మిగిలి ఉన్న భూ సేకరణ ప్రక్రియను, నాలా విస్తరణ అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ నాలా విస్తరణకు సంబంధించిన చేపట్టిన పనులను వేగవంతం చేయడంతో పాటు మిగిలి ఉన్న భూసేకరణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు.ఈ సందర్భంగా హనుమకొండ ఆర్డీవో వెంకటేశ్, మున్సిపల్ ఎస్ఈ రాజ్ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈ రాంప్రసాద్, ఈఈ రవికుమార్, సీపీ రవీంద్ర రెడేకర్, ఈఈ కిరణ్ కుమార్, డీఈ మధుసూదన్ రెడ్డి, తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర పాల్గొన్నారు.

# ఉత్సవ రథం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 13 (జనం సాక్షి)** :భద్రకాళి దేవాలయంలో రథోత్సవం నిర్వహణకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో రూపుదిద్దుకుంటున్న ఉత్సవ రథం పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. రథోత్సవ ఏర్పాట్ల వివరాలను ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, ఆలయ కార్య నిర్వహణాధికారి సునీత ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఆలయ మాడవీధుల్లో ఉత్సవ రథం సజావుగా తిరిగేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. భద్రకాళి చెరువులో తగినంత నీటి వసతి లేనందున తెప్పోత్సవానికి తాత్కాలికంగా నీటి కొలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఎస్ఈ రాంప్రసాద్, అధికారులను ఆదేశించారు. అదేవిధంగా భద్రకాళి తాగునీటి జలాశయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సాగునీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. భద్రకాళి తాగునీటి జలాశయానికి దేవాదుల నీరు చేరేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రాజ్ కుమార్, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఇరిగేషన్ డీఈ మధుసూదన్ రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యే భేటీ



**ఖానాపూర్ అక్టోబర్ 13 (జనం సాక్షి)**ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి గళం విప్పారు. ఈ కార్యక్రమం ముగిసిన మరుసటి రోజు, వెడ్మ బొజ్జు పటేల్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలతో పాటు, జిల్లాలోని ప్రజా సమస్యలు, పార్టీ సంగతులపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది.

## సిద్ధార్థ కుటుంబానికి చంద్రన్న పరామర్శ



**నిర్మల్ టౌన్ అక్టోబర్ 13,(జనంసాక్షి )** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అమరవేణి సిద్ధార్థ బహుజన్ గౌడ్ నెల మాసికం సందర్భంగా నిర్మల్‌లోని వెంకటాపూర్ కాలనీలో ఆయన కుటుంబ సభ్యులను మాజీ మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకుడు పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న, ప్రజా సంఘాల నాయకులు పరామర్శించారు. సిద్ధార్థ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఐక్యవేదిక రాష్ట్ర నాయకుడు గంట సత్యం, బంటు శ్రీనివాస్, పెద్ది రాజన్న, ఇంజినీర్ పోచన్న, తోటరాజు, లింగు, నర్సయ్య, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గుండా మల్లేష్ వర్ధంతి వేడుకలు



**రామకృష్ణాపూర్,అక్టోబర్ 13(జనంసాక్షి):**బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ గుండా మల్లేష్ వర్ధంతి వేడుకలు పట్టణ సిపిఐ పార్టీ కార్యాలయంలో నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటం చేస్తూ పేద ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన మహా నేత మల్లేష్ అని కొనియాడారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై గళం విప్పిన మహా నాయకుడు అన్నారు. మల్లేష్ పోరాట స్ఫూర్తిని కమ్యూనిస్టులుగా కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కౌడగాని సాంబయ్య, మద్దెల శంకర్, మినుగు ముని, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వనం సత్యనారాయణ, మామిడి గోపి, పౌల్, వెంకటస్వామి సాంబయ్య, శంకర్ రాజన్న రమేష్ ముకుంద రెడ్డి చిరంజీవి పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు



**చెన్నారావుపేట, అక్టోబర్ 13 ( జనం సాక్షి):** అన్నపూర్ణ దేవి అలంకర ణలో దుర్గా మాత అమ్మ వారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమం లో దంపతులు కాగితో జు స్రవంతి ఉపేందర్, మంచోజు స్వప్న మనో జ్ కుమార్, కర్రె శ్రీ శృతి శ్రీనివాస్, వేముల రాఘవేంద్ర, నల్ల రాకేష్, మంద సంతోష్, బొమ్మరిపోయిన గణేష్, భాష బోయిన స్టాలిన్, భాషబోయిన గణేష్, ప్రజిత్ చంద్ర, గంధం వరుణ్ తేజ్, భాషబోయిన సందీప్, భాష బోయిన లికిత, వేములకొండ తేజస్విని, శ్రీ హర్ష, కర్రె భరత్, బొమ్మరిపోయిన రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ గుండా మల్లేష్‌కు విప్లవ జోహార్లు





**బెల్లంపల్లి, అక్టోబర్ 13, (జనంసాక్షి)** అమరజీవి దివంగత నేత కామ్రేడ్ గుండా మల్లేష్ 6వ వర్ధంతి భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గం ఆధ్వర్యంలో విప్లవ జోహార్లు అర్పించారు. పట్టణంలోని భగత్ సింగ్ విగ్రహం వద్ద ఉన్న గుండా మల్లేష్ విగ్రహానికి పూలమాలవేసి, పట్టణ సిపిఐ కార్యాలయంలో గుండా మల్లేష్ చిత్రపటానికి పూలమాలవేసి పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి అధ్యక్షతన వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేణు శంకరు, జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి హాజరై మాట్లాడారు. అమరజీవి గుండా మల్లేష్ కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి, పేద ప్రజల సమస్యలపై అలుపెరుగని ప్రజా ఉద్యమాలు నిర్మించి, దున్నేవానికి భూమి చెందాలని, భూమిలేని పేదలకు భూమి ఇవ్వాలని, లాకప్ డెత్ లకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిన మహోన్నతమైన నేత అన్నారు. సామాన్య కుటుంబంలో పుట్టి భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతానికి ఆకర్షితులై బాసెట్టి గంగారం, పోతుగంటి పోశెట్టి ప్రియశిష్యుడై సింగరేణి ఉద్యోగాన్ని వదిలేసి కమ్యూనిస్టు పార్టీలో చేరి అంచలంచలుగా ఎదిగి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికై ఆసిఫాబాద్ నియోజక వర్గానికి మూడుసార్లు ఎమ్మెల్యేగా, నూతనంగా ఏర్పడిన బెల్లంపల్లి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా మొత్తం నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పనిచేశారన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో అనేక ప్రజా సమస్యలను పరిష్కరించి, ఎన్నో ప్రభుత్వ భవనాలను, బెల్లంపల్లి పట్టణానికి బస్టాండ్ను నిర్మింపజేసి, ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఎన్నో ప్రాజెక్టుల గురించి, తుమ్మి హేటి వద్ద ప్రాజెక్టు నిర్మించాలని ఈ జిల్లాలో సస్యశ్యామలం చేయాలని శాసనసభలో గళమెత్తిన నేత అన్నారు. ఎటువంటి అవినీతి లేకుండా నిస్వార్థ జీవితాన్ని గడిపిన మహోన్నతమైన నేత అని, తన జీవితాన్ని మరణించేవరకు ప్రజాసేవకే అంకితం చేసిన త్యాగజీవి అన్నారు. ఆయన జీవితాన్ని మనమంతా ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకుపోవడానికి మనమంతా కృషి చేయాలని, అదే ఆయనకు నిజమైన నివాళులని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండా మల్లేష్ సతీమణి గుండా సరోజన, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బొల్లంపూర్ణిమ, జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ , మహిళా సమైక్య జిల్లా అధ్యక్షులు బొల్లం సోని, బికేఎంయు జిల్లా కార్యదర్శి గుండ చంద్రమణిక్యం, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మేకల రాజేశం, జిల్లా సమితి సభ్యులు డిఆర్ శ్రీధర్, రత్నం రాజ్యం, పార్టీ నాయకులు స్వామి దాసు, కామర దుర్గయ్య, కే తిరుపతి, జి మహేందర్ రెడ్డి, స్వర్ణలత, చంద్రయ్య, మిట్టపల్లి మల్లేష్, శంకర్, ప్రశాంతి, రవిశంకర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దేవాదుల ద్వారా సాగునీరు అందిస్తున్న ఘనత ఎమ్మెల్యే కడియం శ్రీహరిదే

## కడియం శ్రీహరిని విమర్శిస్తే ఖబర్దార్



**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 13 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలోని దేవాదుల ప్రాజెక్టు ద్వారా రైతుల పంటపొలాలకు సాగునీరు అందిస్తున్న ఘనత మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరిదే అని జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు అంబటి కిషన్ రాజ్, జిల్లా అధికార ప్రతినిధి బెలిదె వెంకన్న అన్నారు. పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీని, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని విమర్శిస్తే ఖబర్దార్ అని బీఆర్ ఎస్ నాయకులను హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని అన్నారు. నియోజకవర్గాన్ని కడి యం శ్రీహరి అభివృద్ధి చేస్తుంటే,తామె చేశామని బిఆర్ఎస్ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. కడియం శ్రీహరి వ్యక్తిగత పనులపై విదేశాలకు వెళితే సంపాదించిన సొమ్మును దాసుకోవడానికి కడియం వెళ్లాడని మాట్లాడడం బిఆర్ఎస్ నాయకులకు తగదన్నారు. ఆనాడు బి ఫామ్ లు, పదవులు, అభివృద్ధి పనులు అమ్ము కున్న చరిత్ర బిఆర్ఎస్ ది అని అన్నారు. కడియం శ్రీహరిని విమర్శించే స్థాయి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి, స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యకు లేదని అన్నారు. ఆనాడు జనగామ జిల్లా ఏర్పాటు కోసం కడియం శ్రీహరి కెసిఆర్ పై ఒత్తిడి తీసుకు రావడం జరిగిందని, కొమురవెల్లి పుణ్యక్షేత్రం సిద్దిపేట జిల్లాలో కలిపింది మాజీ ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి కాదా అని ప్రశ్నించారు. దేవాదుల ప్రాజెక్టుకు కడియం శ్రీహరి పునాది వేస్తే మీరు పిండాలు పెట్టింది వాస్తవంకాదా అని అన్నా రు. అయినప్పటికీ దేవాదుల పూర్తి చేయించి దేవాదుల కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపిన ఘనత కడియం శ్రీహరిదే అన్నారు. బిఆర్ఎస్ 10సంవత్సరాలు ప్రభుత్వంలో కెసిఆర్ కుటుంబం దోచుకుని దాచుకున్నది నిజం కాదా అని అన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న కేసీఆర్ ఐదు సంవత్సరాలు ఫామ్ హౌస్ లో ఉండి మళ్లీ అధికారంలోకి వస్తానని కలలు కంటున్నారని, వారి కలలు నిజం చేయడానికి ప్రజలు సిద్ధంగా లేరని వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. టికెట్టు వస్తుందో రాదో తెలియని మాజీ ఎమ్మెల్యే రాజయ్య కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు అంబటి కిషన్ రాజ్, జిల్లా అధికార ప్రతినిధి బెలిదె వెంకన్న, జిల్లా ఉపాధ్య క్షుడు జగదీశ్ చందర్ రెడ్డి,నాయకులు మహేందర్ రెడ్డి, పోగుల సారంగపాణి, బూర్ల శంకర్, దిలీప్ రెడ్డి, పురమని రజాక్, నాగరబోయిన శ్రీరాములు, క్రాంతి, గట్టు రమేష్, కొంతం శ్రీనివాస్, బాబు, సింగపురం వెంకటయ్య, మారపాక వసంత్, జీడి ప్రసాద్,పోశాల కృష్ణ,మామిండ్ల శ్రీనివాస్, రాఘవ రెడ్డి, ప్రభాకర్, దశరథ, గుర్రం పాతి కుమార్, మేకల మల్లేశం, సింగపురం దయాకర్, ఉమా శంకర్, గోనెల వెంకన్న, గట్టుకోటి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సిద్దేశ్వర ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

## మొక్కులు చెల్లించుకున్న భక్తులు



**చెన్నారావుపేట, అక్టోబర్ 13 ( జనం సాక్షి):** మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయంలో అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గామాత అమ్మవారిని ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, సాయి శాస్త్రి, గణేష్ శాస్త్రిలు గాయత్రి దేవి అలంకరణలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుప్రజ, ములుక ఐలయ్య కళావతి, కంది విజయ, మంగ రవితేజ, లక్క విజయ్, సంకటి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై గోవర్ధన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రమేష్



**చెన్నారావుపేట, అక్టోబర్ 13 ( జనం సాక్షి ):** నూతన ఎస్సై గా బాధ్యత చేపట్టిన పొన్నాల గోవర్ధన్‌ను ఎంసిపిఐయు మండల కార్యదర్శి జన్ను రమేష్, అంబేద్కర్ వెజినరీ యూత్ అధ్యక్షులు గద్దల ప్రశాంత్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేత గ్రామ సర్పంచ్ : బిల్ల యాదగిరి



**వేలేరు:అక్టోబరు; 13 (జనం సాక్షి)** వేలేరు గ్రామానికి చెందిన బాధిత కుటుంబానికి కడియం శ్రీహరి సహకారంతో మంజూరైన 1,03,000 (లక్ష మూడు వేల) రూపాయల, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందించిన గ్రామ సర్పంచ్ బిల్లా యాదగిరి ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వేలేరు గ్రామానికి చెందిన బత్తిని సుజాత అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం శాసనసభ్యులు కడియం శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా1,03,000 రూపాయల ను మంజూరు చేయడం జరిగింది. ఎమ్మెల్యే అందుబాటులో లేని కారణంగా సర్పంచ్ తన ఇంటికి వెళ్లి చెక్కును వారి కుటుంబ సభ్యులకు చెక్కును అందించడం జరిగినది.

# దుర్గామాత సన్నిధిలో మహా అన్నదానం

**బచ్చన్నపేటఅక్టోబరు; 13 ( జనం సాక్షి):** బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలోని దుర్గామాత సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం అన్నదాత ఇమ్మడి చైతన్య జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని పిల్లాపాపలను చల్లగా చూస్తూ పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆ దేవతను వెళుతున్నారు. ఈ కార్యక్రమంలో పరంధామ గౌడ్, వికాస్ గౌడ్, గాలి తిరుపతిభాస్కర్ గౌడ్.బైరగొని బాలరాజ్ గౌడ్, బైరగోని యశ్వంత్, శ్రీకాంత్, అజయ్, ప్రసన్న, సృజన్, రాకేష్, వర్ధిని, రింకి, హారిక, రమ్య, హన్సిక ,భాను ప్రసాద్ పాల్గొన్నారు.


ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పూర్తితో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఇమ్మడి జితేందర్ రెడ్డి

Prajagonthuka News 13 అక్టోబర్, 2026 04:25 PM

పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పూర్తితో అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కేసిరెడ్డిప గ్రామంలో దుర్గామాత నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ మండ నాయకుడు ఇమ్మడి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనం నిర్వహించారు. దుర్గామాత మండపం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భక్తుల అన్నప్రసాదాన్ని అందించారు.ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పూర్తితో ఆధ్యాత్ కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ అన్నదాన కార్యక్రమ నిర్వహించినట్లు ఇమ్మడి జితేందర్ రెడ్డి తెలిపారు. నవరాత్రుల సందర్భంగా అమ్మవార దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు అన్నప్రసాదం అందించడం ఆనందంగా ఉందన్నా భక్తి, సేవాభావం, మానవత్వం కలగలిసిన అన్నదానం కార్యక్రమాలు సమాజంలో ఐక్యత పెంపొందిస్తాయని పేర్కొన్నారు.కేసిరెడ్డిపల్లి గ్రామంలో దుర్గామాత నవరాత్రుల ఉత్సవా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గ్రామ ప్రజలు, భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొందుత ఉత్సవాల్లో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో హాలి ప్రసాద్, భాస్కర్, గాలి తిరుప పరంధామ, వికాస్ ,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాదారంలో తీరనున్న నీటి కష్టాలు

**నూతన బోర్వెల్ ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి,ఎమ్మెల్యే గడ్డం వినోద్, జిల్లా ఉపాధ్యక్షుడి కృషి ఫలితంగానే ఈ పని సాధ్యం అయ్యింది: సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్**



**తాండూర్, అక్టోబర్ 13(జనం సాక్షి)**మంచిర్యాల జిల్లా తాండూరు మండలం మాదారం గ్రామంలో ఎన్నో రోజుల నుండి వేధిస్తున్న తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించింది. గ్రామంలోని నీటి సమస్యలను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి స్థానిక బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యే చొరవతో డీఎంఎఫ్టీ (ఐవీఖీ) నిధుల నుండి 5 లక్షల రూపాయలు మంజూరు కాగా, మూడు నెలల క్రితం గ్రామంలో బోరు బావిని తవ్వించారు.తాజాగా ఈ బోరుకు మోటార్ బిగించి, మంగళవారం జిల్లా ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి గ్రామ పంచాయతీ పాలకవర్గంతో కలిసి లాంఛనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి నీటి సరఫరాను ప్రారంభించారు,ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా మాదారం గ్రామ ప్రజలు, ముఖ్యంగా వేసవి కాలంలో తీవ్ర నీటి సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామానికి అందుతున్న మిషన్ భగీరథ నీరు పూర్తి స్థాయిలో సరిపోకపోవడం వల్లే ఈ ఇబ్బందులు వచ్చాయని, ఈ సమస్యను అధిగమించడానికి నూతన బోర్వెల్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఇకపై ప్రతి ఇంటికీ నిరంతరాయంగా నీటిని సరఫరా చేస్తామని వెల్లడించారు. గ్రామ ప్రజల నీటి కష్టాలను తీర్చడానికి అపర భగీరథుడిలా అహర్నిశలు కష్టపడిన సూరం రవీందర్ రెడ్డికి, నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కి మాదారం గ్రామ పంచాయతీ ప్రజల తరఫున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి, వార్డు సభ్యులు గొర్లపల్లి భానేష్, గోదెల లక్ష్మి, మీస లలిత, కత్తెర్ల రవికుమార్, పొట్లంచెర్ల సౌమ్య, గుండేటి లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి శ్రీవాణి పాల్గొన్నారు. వారితో పాటు కాంగ్రెస్ నాయకులు పుట్ట శ్రీనివాస్, జోరిగల రమేష్, తోట శ్రీనివాస్, మీస శంకర్, ఆసంపల్లి శ్రీనివాస్, సిపిఐ నాయకులు సముద్రాల ఆనంద్, సిరికొండ సత్యనారాయణ, బొడ్డు సతీష్, రేషన్ డీలర్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి స్పీకర్ మధుసూదనా చారి జన్మదిన వేడుకలు

### పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు



**ఆత్మకూర్, అక్టోబర్ 13 (జనం సాక్షి):**ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడ్ సెంటర్లో తెలంగాణ తొలి స్పీకర్ సిరికొండ మధుసూనా చారి జన్మదిన వేడుకలు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆత్మకూరు మండల కమిటీ అధ్యక్షులు ఎండి బాబుమియా( చిరు ) ఆధ్వర్యంలో కేకు కట్ చేసి స్వీట్లు పండ్లు పంచుతూ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్సండ్ల సదానందం పాల్గొని మాట్లాడుతూ శాసనమండలి సభ్యులు సిరికొండ మధుసూధనాచారి నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో వారికి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షించారు.తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించే విధంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కార్యదర్శి వంగేటి ప్రభాకర్, మండల అధ్యక్షులు ఎండి బాబుమియా, ఉపాధ్యక్షులు అంకత రవి ,ప్రధాన కార్యదర్శి దుంక దువ్వ రాజన్న, ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు భాష బోయిన సాగర్, నీరుకుళ్ళ గ్రామ అధ్యక్షులు పసుల లక్ష్మీనారాయణ తో పాటు తెలంగాణ ఉద్యమకారులందరూ పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటర్ల నమోదుపై దృష్టి సారించాలి



### బిఆర్ఎస్ పార్టీ జిల్లా యూత్ మాజీ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగ రమేష్

**మంగపేట, అక్టోబర్ 13 (జనంసాక్షి)**నల్గొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి విజయమే లక్ష్యంగా ఓటర్ల నమోదుపై పార్టీ నాయకులు, కార్యకర్తలు బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగ రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని రాజుపేట కేంద్రంలో పార్టీ సీనియర్ నాయకులు యడ్లపల్లి నరసింహారావు అధ్యక్షతన మండలంలోని మల్లూరు నుండి అకినేపల్లి మల్లారం వరకు ఉన్న 13 గ్రామాల బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా నాగ రమేష్ హాజరయ్యారు. అనంతరం నాగ రమేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ పేరిట యువతను, విద్యార్థులను, నిరుద్యోగులను తీవ్రంగా వంచించిందని ఆరోపించారు. అలాగే నిరుద్యోగులకు ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, 18 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేకపోయారని విమర్శించారు. ఏటా జూన్ 2న జాబ్ క్యాలెండర్, సెప్టెంబర్ 17న నియామకాలు పూర్తి చేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. 30 వేల ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ అని చెప్పి కేవలం 10 వేల పోస్టులకే పరిమితం చేశారని, నెలకు రూ. 4,000 నిరుద్యోగ భృతి, 18 ఏళ్లు నిండిన యువతులకు ఉచిత స్కూటర్ల హామీలను పక్కన పెట్టారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఉద్యోగులకు కొత్త పిఆర్సి, రావాల్సిన డిఎల చెల్లింపులో తీవ్ర ఆలస్యం చేస్తున్నారని, ఉద్యోగుల ఆందోళనల వల్లే 2 డిఎలను ప్రకటిస్తూ కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వంపై నిరుద్యోగులు, ఉద్యోగులు, యువతలో తీవ్ర అసహనం ఉందన్న ఆయన, ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేసి పట్టభద్రుల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, సీనియర్ నాయకులు కర్రి శ్యాంబాబు, కోడె రాము, బండ్ల మధు ప్రసాద్, ఎండి రాయ సాహెబ్, చదలవాడ సాంబశివరావు, సోషల్ మీడియా వారియర్ మునిగేల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి ఆలయంలో ఆదివాసిలు పూజలు



**సిరికొండ అక్టోబర్ 13 (జనంసాక్షి) :** సిరికొండ మండలం మహాలక్ష్మి ఆలయంలో ఆదివాసులు పేన్ దసరా పూజలు ప్రారంభమయ్యాయి. మండలంలోని రిమ్మతో పాటు పలు గ్రామల ప్రజలు అధిక సంఖ్యలో మహాలక్ష్మి ఆలయంలో చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. జున్ నెలలో ఖరీఫ్ సాగు చెసి, పాడి పంటలు బాగుండాలని మట్నక్కులు మొక్కుకొని, దసరా పండుగ ముందుగా మట్నక్కులు చెల్లించడం ఆనవాయితీగా వస్తుందని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ సిడాం శంకర్, దేవరి ప్రళద్, మహజాన్ అమృత్ రావ్, పేందూర్ వెంకట్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు 10 శాతం లాభాల వాటా ఇవ్వాలి

**శ్రీరాంపూర్(జనంసాక్షి):**సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కేవలం రూ. 5,500 లాభాల వాటా ప్రకటించడం అన్యాయమని,నికర లాభాల్లో 10 శాతం వాటా ఇవ్వాలని ఎస్‌సీసీడబ్ల్యూ--ఐఎఫ్‌టీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి. బ్రహ్మానందం డిమాండ్ చేశారు. సంస్థ లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ కీలకమని,అయినప్పటికీ వారిపట్ల వివక్ష చూపడం తగదన్నారు.ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం పునరాలోచించి న్యాయమైన లాభాల వాటా ప్రకటించాలని కోరారు.ద

# రైతులకు సబ్సిడీ మందుల పంపిణీ



**నెన్నెల, అక్టోబర్ 13 (జనంసాక్షి)**బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు నెన్నెల మండల రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ, కపాస్ క్రాంతి పథకం కింద రైతులకు మిపిక్వాట్ క్లోరైడ్, పురుగుమందులను పంపిణీ చేశారు. అధిక సాంద్రత పత్తి సాగుతో కలిగే ప్రయోజనాలను వ్యవసాయ అధికారులు రైతులకు వివరించారు. రానున్న యాసంగిలో ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సృజన, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గట్టు మల్లేష్, సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంధ్య, రైతులు పాల్గొన్నారు. అధిక సాంద్రత పత్తి సాగుతో ప్రయోజనాలు ఉన్నాయని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# అమరజీవి గుండా మల్లేష్‌కు నివాళులు



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 13(జనంసాక్షి):**అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ ఆరో వర్ధంతి సందర్భంగా మందమర్రి పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి వనం సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజ్ మాట్లాడుతూ పేదలు, కార్మికులు, కర్షకులు, అణగారిన వర్గాల హక్కుల కోసం గుండా మల్లేష్ తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. శ్రమజీవుల విముక్తి, ఎర్రజెండా ఆశయాల సాధన కోసం ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు.కార్మికుల హక్కుల పరిరక్షణ, పేదలకు న్యాయం జరిగే వరకు పోరాడటమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలు, ఆర్థిక అసమానతలపై వామపక్ష శక్తులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు ఆర్. వెంకన్న, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆంటోనీ దినేష్, ఎం.డి. రసూల్, జక్కనబోయిన సమేందర్, హమాలీ సంఘం నాయకులు డి. సంపత్, సాగె పోశం, పూరెల్ల శ్రీనివాస్, ఆవుల కుమార్, పూరెల్ల మహేష్, దామరకుంట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13(జనంసాక్షి ):** ఎన్‌హెచ్ఎం-జేఏసీ డిమాండ్ నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం) ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఎన్‌హెచ్ఎం జాయింట్ యాక్షన్ కమిటీ (ఎన్‌హెచ్ఎం-జేఏసీ) డిమాండ్ చేసింది. ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు వేతనాల పెంపు, పెండింగ్ బకాయిల చెల్లింపు, ఆరోగ్య బీమా వంటి సౌకర్యాలను అందించాలని కోరింది. ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు క్యాడర్ ఫిక్సేషన్ అమలు చేసి, 100 శాతం గ్రాస్ వేతనాలు చెల్లించాలని , ఉద్యోగుల వేతన చెల్లింపుల్లో జాప్యాన్ని నివారించేందుకు స్టేట్ హెల్త్ సొసైటీ (ఎస్‌హెచ్ఎస్) పరిధిలోకి తీసుకువచ్చి, స్పార్ష్ (స్పర్శ ) విధానం ద్వారా వేతనాలు చెల్లించాలని కోరింది. 2022 నుంచి 5 శాతం ఇంక్రిమెంట్‌తో పాటు 8 శాతం బోనస్ మంజూరు చేయాలని డిమాండ్ చేసింది. ఇతర ప్రభుత్వ శాఖల్లో మాదిరిగా ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సర్వీసు క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, మహిళ ఉద్యోగులకు వర్తించే ప్రసూతి సెలవుల విషయంలోనూ న్యాయం చేయాలని పేర్కొంది. ఉద్యోగులు మరణించిన సందర్భాల్లో వారి కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని, అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యోగులకు అవసరమైన వైద్య సహాయం కల్పించాలని కోరింది. ప్రతి ఉద్యోగికి ఈహెచ్ఎస్,ఈఎస్ఐ ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేసింది. అలాగే, పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ బకాయిలను చెల్లించడంతో పాటు వేతనాల పెంపును తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేసింది. ప్రతి నెలా ఐదో తేదీలోపు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పెండింగ్ బకాయిలను పరిష్కరించి ఉద్యోగులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరింది. ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఎన్‌హెచ్ఎం-జేఏసీ తెలంగాణ విజ్ఞప్తి చేసింది.

## కాసిపేట మెయిన్ రోడ్డు పనులు పూర్తి చేయాలి



**కాసిపేట అక్టోబర్ 13 ( జనం సాక్షి )** కాసిపేట మెయిన్ రోడ్డు పనులు పూర్తిచేయాలని స్థానిక ప్రజలతో కలిసి వివిధ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. రోడ్డు పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని . రోడ్డుపై ఎగసిపడుతున్న దుమ్ము ధూళి కారణంగా ప్రజలు అనారోగ్యనికి గురవుతున్నారు అని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుమ్ము ఇళ్లలోకి చేరడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు .ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రోడ్డు పనులు పూర్తయ్యే వరకు రహదారిపై దుమ్ము తగ్గించే చర్యలు చేపట్టాలని, ప్రజలు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సంకె రవి సిపిఐ ( ఏ ఎం ) మంచిర్యాల జిల్లా కన్వీనర్, సోదారి సురేష్ టిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జి, దుర్గం సుధాకర్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి, వార్డు సభ్యులు రాంబాబు, నిచ్చకోల్ల శంకర్, స్వామి, రత్నం సుధాకర్, సల్లూరి కిరణ్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఎల్టీ ఆర్ చట్టాన్ని అమలు చేయాలి

### 1/70 చట్టానికి విరుద్ధంగా వలస గిరిజనేతరుల ఇంటి పన్ను రద్దు చేయాలి

### వలస గిరిజనేతరులను ప్రోత్సహిస్తున్న పంచాయతీ అధికారులు




**నూగూర్ వెంకటాపురం అక్టోబర్ 13(జనం సాక్షి ):**-ఎల్టిఆర్ చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరుల అక్రమ బహుళ అంతస్తులకు పంచాయతీ అధికారుల అండగా నిలుస్తున్నారని గొండ్వానా సంక్షేమ పరిషత్, తుడుందెబ్బ నాయకులు ఆరోపించారు. మంగళవారం నాడు గోండ్వానా సంక్షేమ పరిషత్ తుడుం దెబ్బ ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలో ఎల్ టి ఆర్ 1/70 చట్టానికి విరుద్ధంగా వలస గిరిజనేతరుల బహుళ అంతస్తుల నిర్మాణాలకు అధికారులే అండగా నిలుస్తున్నారని,వాటికి ఇచ్చిన ఇంటి పన్ను తక్షణమే రద్దు చేయాలని, వెంకటాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి, దొర. తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కణితి వెంకటకృష్ణ మాట్లాడుతూ.5వ షెడ్యూల్ భూభాగంలో వెంకటాపురం మండల కేంద్రంలో ఎల్టిఆర్ 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరులకు ఇంటి పన్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ భూములను గిరిజనేతరులు దౌర్జన్యంగా ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే పంచాయతీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ఇలాంటి అధికారులు ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ఏం తోడ్పడతారు అని తేల్చి చెప్పాలన్నారు. 5వ షెడ్యూల్ భూభాగంలో కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులు పటిష్టంగా అమలు చేయాలని, అమలు చేయని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంకటాపురం మండల కేంద్రంలో ఒక ఆదివాసి కుటుంబ 20 సంవత్సరాలుగా నివాసం ఉంటుంటే ఇంటి పన్నులు ఇవ్వకుండా,వెంకటాపురం పంచాయతీ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తూ వాళ్లని కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారని మండిపడ్డారు.ఇంటి పన్ను ఇవ్వకుండా వారికి విద్యుత్ సౌకర్యం ఆరు నెలలుగా లేకుండా చిమ్మ చీకట్లో వారు నివసిస్తున్నప్పటికీ అధికారులు ఏ మాత్రం స్పందించకపోవడం ఇది చాలా దారుణమని,80 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇంకా దొరల పాలన నడుస్తుందా అని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ సమాజానికి ప్రభుత్వ అండగా ఉండాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండలంలోకి వలస గిరిజనేతరులు విచ్చలవిడిగా వస్తున్న, అధికారులు వలస గిరిజనేతరులను ప్రోత్సహిస్తున్నారు తప్ప,వలస నిరోధిక చట్టం ఏమాత్రం అమలు చేయడం లేదని మండిపడ్డారు.గిరిజనేతరుల అక్రమ ఇంటి పన్ను రసీదులను తక్షణమే రద్దు చేసి,ఎన్టీఆర్ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి ఎన్టీఆర్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లుపై వెడుతున్న విద్యుత్ తీగలు



**సిరికొండ అక్టోబర్ 13 (జనంసాక్షి) :** సిరికొండ మండలం రిమ్మ గ్రామంలో గత కొన్ని రోజులుగా ఇండ్లపై నుండే వేలాడుతు వెళ్తున్న విద్యుత్ తీగలు ప్రజలకు ప్రమాదకరంగా మారిన పట్టించుకునే దిక్కు మొక్కు లేకుండా పోయిందని ఆ గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓ కుటుంబనికి నూతన ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా వారు వెడుతున్న విద్యుత్ తీగలు వద్ద ఇల్లు నిర్మాణం చేసారు. కర్రతో స్తంబం ఏర్పటు చేసుకుని విద్యుత్ సరఫరా చేస్తున్నారు. అదికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## జనాభా గణనలో పాటించవలసిన అంశాలపై అవగాహన కలిగి ఉండాలి: జిల్లా కలెక్టర్ కె.హరిత



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13(జనంసాక్షి ):** జనాభా గణన ఫేజ్ 2లో భాగంగా కార్యక్రమ నిర్వహణలో ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి గురవయ్య లతో కలిసి జనాభా గణన ఫేజ్ 2లో భాగంగా జిల్లా, డివిజన్ స్థాయి చార్జ్ అధికారులకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనాభా గణన ప్రక్రియలు ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు చెప్పిన ప్రతి అంశాన్ని తెలుసుకోవాలని, మొదటి విడత ఇండ్ల గణన కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో 2వ విడత లో చేపట్టే జన గణన కార్యక్రమాన్ని సమన్వయంతో పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ ఉషన్న, జిల్లా యువజన క్రీడ సేవల అధికారి వెంకటేశ్వర్, చార్జ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇండియన్ రెడ్‌క్రాస్ వరంగల్ చైర్మన్ బేతి అశోక్ బాబుక ఘన సన్మానం



**వరంగల్ మండలం, అక్టోబర్ 13( జనం సాక్షి)** రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా చైర్మన్ బేతి అశోక్ బాబును ఘనంగా సన్మానించారు. రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ అధ్యక్షుడు రొటేరియన్ సోమ వేణుగోపాల్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయస్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్ చిరంజీవి చేతన్ శౌర్యకు క్రీడల్లో మరింత రాణించేందుకు ప్రోత్సాహకంగా ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే రెడ్‌క్రాస్ సభ్యుడు, రొటేరియన్ తోట సంపత్‌ను, వరంగల్ జిల్లా ఫోటోగ్రఫీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన రొటేరియన్ వంగరి వేణుగోపాల్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ కార్యదర్శి రొటేరియన్ నాయిని అనిల్ కుమార్, జూలూరి కృష్ణమూర్తి, అసిస్టెంట్ గవర్నర్ పోరాడ్ల రత్నాకర్, కుమారస్వామి, కోరే చంద్రమౌళి, కొడం రాజేందర్ సుంకనపల్లి శ్రీనివాస్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు క్రీడాకారులను ప్రోత్సహించడం, ప్రతిభావంతులకు అండగా నిలవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# ఈ నెల 15న జానకాపూర్‌లో కిసాన్ మేళా

### జిల్లా కలెక్టర్ కె.హరిత



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13(జనంసాక్షి ):** ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఈనెల 15వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల ప్రేమల గార్డెన్ లో కిసాన్ మేళ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, ఆత్మ చైర్మన్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, నూతన సాగు పద్ధతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళు ఏర్పాటు చేసి వ్యవసాయ రంగంలో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతలు, వినూత్న సాగు విధానాలు, ప్రభుత్వ పథకాలు, రైతులకు అందించే సేవలపై వివరించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు తగిన సూచనలు అందించడంతో పాటు, వ్యవసాయ ఉత్పాదకత పెంపు, నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకునే విధానాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖతో పాటు ఉద్యానవన శాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ, మార్కెటింగ్ శాఖ, సహకార శాఖ, పౌరసరఫరాల శాఖ, పంచాయతీరాజ్ శాఖ తదితర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని తమ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు, సేవలను రైతులకు వివరిస్తారని తెలిపారు. కిసాన్ మేళాలో రైతులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

# సింగరేణి కార్మిక గర్జన సభను విజయవంతం చేయాలి

### బెల్లంపల్లి నుంచి భారీగా తరలిరావాలి

### మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



**తాండూర్, అక్టోబర్ 13(జనం సాక్షి )** ఈ నెల 14న సాయంత్రం 5 గంటలకు గోదావరిఖనిలో నిర్వహించనున్న సింగరేణి కార్మిక గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పిలుపునిచ్చారు. సభ విజయవంతానికి చేపట్టాల్సిన కార్యాచరణపై సోమవారం తాండూర్ మండల సీనియర్ నాయకుడు ఎలుక రామచందర్ నివాసంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో తాండూర్ మండలానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, సింగరేణి కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను గ్రాండ్ సక్సెస్ చేయాలని కోరారు. సభకు జన సమీకరణ, వాహనాల ఏర్పాటుపై నాయకులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో తాండూర్ మండల అధ్యక్షుడు దత్తుమూర్తి, మాజీ ఎంపీపీ మాసాడి శ్రీరాములు, పూసల ప్రణయ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ పేరక రాజన్న, శంకర్, పురుషోత్తం గౌడ్, ఎలుక రామచందర్, నిరంజన్, మద్దిబోయిన అర్జున్, గట్టు సంతోష్, బోడ సతీష్, బాబు ఖాన్, జాడి పోశం, ఉప్పుల్ల సంతోష్, లక్ష్మీనారాయణ, గంగారం, సూర్యకిరణ్, సారయ్య, రాకేష్, ప్రశాంత్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా సాయి భోజన్




**బెల్లంపల్లి, అక్టోబర్ 13, (జనంసాక్షి)** దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కనుకుంట్ల ప్రశాంత్ శ్రీలేఖ, కనుకుంట్ల శ్రీనివాస్ సరోజన, ఆడెపు సదానందం దేవేంద్ర కుటుంబీకుల ఆర్థిక సహకారంతో గర్భిణులకు, బాలింతలకు, దయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ - రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ కు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం, అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ అన్నారు. ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు రాజేశ్వరి జేరిపోతుల, చంద్రకళ, సేవకులు పోతురాజుల తిరుపతి, కనుకుంట్ల సరోజన, శ్రీనివాస్, వరాల క్రాంతి, భీమశంకర్ తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

# పుష్కర ఘాట్ ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి చేయాలి

### సర్పంచ్ చింతల మల్లేష్



**ఖానాపూర్ అక్టోబర్ 13 (జనం సాక్షి)** మండలంలోని దిలావర్‌పూర్ పరిసరాలలోని ఉత్తర వాహిని గోదావరి నది తీరంలో పుష్కర ఘాట్ ఏర్పాటుకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రత్యేక చొరవ చూపాలని దిలావర్‌పూర్ సర్పంచ్ చింతల మల్లేష్ విజ్ఞప్తి చేశారు. ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టత కలిగిన ఈ ప్రాంతంలో ఘాట్ నిర్మాణానికి అవసరమైన సమగ్ర ప్రతిపాదనలను వెంటనే ప్రభుత్వానికి పంపించి, నిధుల మంజూరుకు కృషి చేయాలని ఆయన కోరారు. దిలావర్‌పూర్‌లోని పురాతన శివాలయం, బద్ది పోచమ్మ ఆలయాలకు విశేష ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉందన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ మండలాల నుంచి ఆదివాసీలతో పాటు ఇతర ప్రాంతాల భక్తులు ఇక్కడికి పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారని తెలిపారు. ముఖ్యంగా స్వామివారిని దర్శించుకుని, తమ మొక్కుబడులు తీర్చుకోవడానికి నిత్యం వందలాది మంది భక్తులు వస్తుంటారని పేర్కొన్నారు. గోదావరి పుష్కరాల సమయంలోనే కాకుండా అనునిత్యం గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ తెలిపారు. గతంలోనే ఈ ప్రాంతంలో ఘాట్ నిర్మాణానికి సంబంధించి అధికారులు క్షేత్రస్థాయి సర్వే నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఉత్తర వాహిని గోదావరి వద్ద పుష్కర ఘాట్ అందుబాటులోకి వస్తే, పవిత్ర స్నానాలు ఆచరించే భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని వివరించారు. స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వెంటనే సంబంధిత అధికారులతో సమీక్షించి, ప్రభుత్వానికి ప్రతిపాదనలు వేగవంతంగా పంపేలా చర్యలు తీసుకోవాలని ఆయాన కోరారు.

# అష్టదళ పాద పద్మారాధన పూజ



**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 13 ( జనం సాక్షి ) :** చిల్పూర్ మండలం కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థాములో మంగ ళవారం పురస్కరించుకొని ఈవో బి లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో స్వామివారికి అష్టదళ పాద పద్మా రాధన పూజ బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు నిర్వహించడం జరిగింది. దేవాలయ చైర్మన పొట్లపల్లి శ్రీధర్ రావు,కిరణ్మయి దంపతులు 516 రూపాయలు చెల్లించి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ గ్రామాలనుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్రమం కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ సిహెచ్ రాజేందర్ రెడ్డి ,ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రధాన అర్చ కుడు బి రవీందర్ శర్మ,అర్చకులు సౌమిత్రి రంగా చార్యులు, కృష్ణమాచార్యులు, చెరువు ఆదిత్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవి అవతారంలో దుర్గామాత అమ్మవారు



**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 13 ( జనం సాక్షి ) :** మండలంలోని తాటికొండ గ్రామంలో ఉన్నటువం టి శ్రీ కనకదుర్గ అమ్మవారిఆలయంలో దేవి శరన్న వరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం రెండవ రోజు దుర్గామాత అమ్మవారు అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనమిచ్చారు. అర్చకుడు జీడికంటి వరుణాచార్యుల ఆధ్వర్యంలో దుర్గా మాత అమ్మవారికి పంచామృత అభిషేకం, జలా భిషేకం, గణపతి పూజ, నవగ్రహ పూజ,అర్చన, హోమం తదితరకార్యక్రమాలు ఘనంగానిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మ వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదం తీసుకున్నారు. సాయంత్రం కుంకుమపూజ,అర్చన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పండగ బుచ్చయ్య,అర్చకుడు జీడికంటి వర్ణాచార్యులు, భవాని మాల స్వాములు పండగ రాజేశ్వర్, పర్శ రాజు,పండుగ సత్తయ్య, పండుగ రవి, అక్కెనపల్లి రాములు, మారపాక నాగరాజు, అక్కెనపల్లి రాకేష్, శ్రీపతి రాజు, నారబోయిన కార్తీక్, చిలువేరు వర్షిత, మొగ్గం ప్రవస్థి, భక్తులు, మహిళలు, పాల్గొన్నారు.

## మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ

### ఉప సర్పంచ్ బెల్లపు రాజిరెడ్డి



**నెన్నెల, అక్టోబర్ 13 (జనం సాక్షి)** నెన్నెల: మండలంలోని ఆవడం గ్రామంలో బతుకమ్మ పండుగ సందర్భంగా బీఆర్ఎస్ ఉప సర్పంచ్ బెల్లపు రాజిరెడ్డి ఎస్సీ వాడ మహిళలకు రూ.60 వేల విలువైన సౌండ్ బాక్సులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. మహిళలను గౌరవిస్తూ, వారి సంక్షేమం, ప్రతిభకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బెల్లపు రాజమణి, ఎల్కాటూరి అనిల్ కుమార్, మధు, లడ్డు, బెతూ మహేష్, శ్రీశైలం, కుమార్, రోహిత్, బన్నీ, ఆకాష్, పాపయ్యతో పాటు మహిళలు పాల్గొన్నారు.

## నారాయణపూర్ బావిలో యువకుడి మృతదేహం



**రెబ్బెన,అక్టోబర్13(జనం సాక్షి):** రెబ్బేన మండలంలోని నారాయణపూర్ గ్రామ సమీపంలోని బావిలో పల్లె సాయికిరణ్ యువకుడు మృతదేహం లభ్యమైంది. గ్రామానికి చెందిన పల్లె రామయ్య కుమారుడైన సాయికిరణ్ మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రెబ్బెన ఎస్సై వెంకటకృష్ణ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. యువకుడి మృతికి గల కారణాలు తెలియరాలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

# గాయత్రి మాతగా శ్రీ భద్రకాళి అమ్మవారు



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 13 (జనం సాక్షి)** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో దేవీ శరన్నవరాత్ర మహోత్సవములు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం॥ 04-00లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన తదుపరి అర్చకులు అమ్మవారిని గాయత్రిమాతగా అలంకరించారు. సాధనలో మూడవ మెట్టు మంత్రదీక్ష తీసుకోవడం సాధకుని యొక్క జాతకాన్ని పరిశీలించి ఏ మంత్రం సాధకుడికి బాగా ఉపకరిస్తుందో నాలుగైదు చక్రాలు వేసి మంత్ర దీక్ష ఇవ్వడం జరుగుతుంది. నాగాయత్ర్యాపరం మంత్రం నామాతు: పరదైవతం అని శాస్త్ర వచనం. సమస్త మంత్రముల స్వరూపమే గాయత్రి. గాయత్రి అమ్మవారిగా సేవింపబడుతున్న జగన్మాత దర్శనం వల్ల మంత్ర సిద్ధి కలుగుతుంది. అనగా మనం చేసే జపం, మనం చదివే చదువు ఒంటబట్టి ఉత్తీర్ణులవడానికి ఉపకరిస్తుంది. ఈ రోజు అమ్మవారికి ఉదయం చంద్రఘంటా క్రమంలో సింహవాహన సేవ సాయంకాలం మహిషమర్ధిని దుర్గా క్రమంలో గజవాహన సేవలో పూజారాధనలు జరిపారు. రాక్షసులతో యుద్ధం చేస్తున్న సందర్భంలో దిక్కులు పిక్కటిల్లేలా జగన్మాత చేసిన ఘంటానాదానికి అసురీ శక్తుల తలలు పగిలి పోయేవి. ఆ ఘంట కదిలకలు అర్ధ చంద్రాకారంలో ఉండటం వల్ల ఈమెకు చంద్రఘంటా అని పేరు వచ్చింది. చంద్ర ఘంటా క్రమంలోని అమ్మవారిని సేవించడం వలన సాధకుడిని పట్టి పీడిస్తున్న అసురీ శక్తులు దూరమైపోతాయి, మహిషమర్దిని క్రమంలో ఆరాదింపబడిన అమ్మవారు సాధకుడిలోని దుర్మదములను అణచివేసి జాడ్యాన్ని తొలగించి సాధన నక్రమంగా కొనసాగేలా చేస్తుందని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. అమ్మవారి విశేష అలంకరణకు దొంతుల ప్రభాకర్ రెడ్డి అనిత దంపతులు, నామిరెడ్డి విక్రం రెడ్డి-చైతన్య దంపతులు మరియు కరణం ఫణిప్రసాద్- కాంచన దంపతులు తదితరులు ఉభయదాతలుగా వ్యవహరించారు. పూజానంతరం ఉభయదాతలకు శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ప్రత్యేక క్యూలైన్లు, మంచినీటి సౌకర్యం మరియు మధ్యాహ్న భోజనం ఏర్పాట్లను ఆలయ ఈ ఓ శ్రీమతి రామల సునీత పర్యవేక్షించారు. దేవాలయమును సందర్శించిన భక్తులందరికీ శ్రీ భద్రకాళీ సేవా నమితి కన్వీనర్ అయితా గోపీనాథ్ అధ్వర్యంలో మధ్యాహ్నం, రాత్రి అశేష అన్నదానం నిర్వహించారు.

## పరిహారం ఇవ్వకుండా పంట పొలాలు ధ్వంసం చేస్తున్నారని రైతుల ఆగ్రహం

- పోచారంలో గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులను అడ్డుకున్న రైతులు
- హైకోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆరోపణ
- న్యాయమైన పరిహారం ప్రకటించే వరకు వెనక్కి తగ్గేది లేదని స్పష్టం



**పరకాల, అక్టోబర్ 13 ,(జనంసాక్షి):** హనుమకొండ జిల్లా పరకాల మండలం పోచారం గ్రామంలో గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. పనులు ప్రారంభించేందుకు వచ్చిన అధికారులను రైతులు అడ్డుకుని నిరసనకు దిగారు. తమ పంట భూములకు న్యాయమైన పరిహారం చెల్లించకుండా పనులు చేపట్టడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా హడావుడిగా సర్వే నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిహారం లేకుండానే పంటలు ధ్వంసం చేస్తున్నారని ఆవేదన,తమకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం చెల్లించకుండానే పంట పొలాలను ధ్వంసం చేస్తున్నారని రైతులు ఆరోపించారు. హైకోర్టు ఆదేశాలను సైతం పరిగణనలోకి తీసుకోవడం లేదని, ఇంకా సమయం ఉన్నప్పటికీ తమ పంటలను నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి సాగు చేసిన పంటలు కళ్లముందే ధ్వంసమవుతుంటే తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.

**కాంట్రాక్టర్లకు వేల కోట్ల నిధులు.. రైతులకు పరిహారం చెల్లించడంలో ఇబ్బందులా?**

గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రాజెక్టులో కాంట్రాక్టర్ మెగా కృష్ణారెడ్డికి ప్రభుత్వం అదనంగా రూ. 4,000 కోట్లు మంజూరు చేసిందని, అదే సమయంలో రైతులకు చెల్లించాల్సిన పరిహారం విషయంలో మాత్రం ఇబ్బందులు పెడుతోందని రైతులు విమర్శించారు. కాంట్రాక్టర్ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తూ, సారవంతమైన భూములను కోల్పోతున్న రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. తమ భూములు, పంటలకు న్యాయమైన పరిహారం అందించడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని నిలదీశారు.

# ప్రభుత్వాన్ని మోసం చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

### బీజేపీ రాష్ట్ర నాయకుడు దామోదర్ రెడ్డి



**పాలకుర్తి, అక్టోబరు 13(జనంసాక్షి)** బీఆర్ఎస్ ప్రభుత్వం హాయాంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరి చేయించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తన పేరుపై ఉన్న స్థలాల్లో ఇండ్ల నిర్మాణాలు చేపట్టి ప్రభుత్వాన్ని మోసం చేశాడని. భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకుడు పాకనాటి దామోదర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల్లో గతంలో ప్రభుత్వ నిధులు మంజూరి చేయించి డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించటం ఏమిటని ప్రశ్నించారు. తొర్రూరు మండలం గుర్తూరులో దయాకర్ రావుకు 105 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నప్పటికి ఆ భూమి ఎన్నికల అఫిడవిట్లో చేర్చలేదని ఆరోపించారు. అంటే ఎన్నికల సంఘాన్ని దయాకర్రావు మోసం చేశాడని అన్నారు. ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం దయాకర్రావుపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, మాజీ మంత్రి దయాకర్ రావు లు ఇద్దరు దొందు దొందేనని అనడానికి నిదర్శన మన్నారు. ఈ ఆరోపణలపై ఆధారాలతో నిరూపించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, మీరు సిద్ధమేనా అని దయాకర్రావుకు సవాల్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు దొంగరి మహేందర్, మారం రవికుమార్, వడ్లకొండ రవి, కమ్మగాని శ్రీకాంత్, పెనుగొండ సోమేశ్వర్, పబ్బ సంతోష్, దేవసాని కృపాకర్. వెంకన్న, మచ్చ సునీల్, సమ్మయ్య, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టేకుమట్ల టియుడబ్ల్యూజే నూతన కమిటీకి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్

### మాదిగ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానం



**టేకుమట్ల అక్టోబర్ 13 జనంసాక్షి** టేకుమట్ల మండలంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ జర్నలిస్ట్ టి యు డబ్ల్యూ జే నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మారపల్లి రాజ కొమురయ్య ప్రధాన కార్యదర్శి గోల్లెపెల్లి సంతోష్ కోశాధికారి కన్నూరి రమేష్ భూపాలపల్లి డివిజన్ ఉప కార్యదర్శి దసారపు ప్రశాంత్‌లను పూర్వకంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామచంద్ర మాదిగ దూడపాక శ్రీనివాస్ మాదిగ మండల నాయకులు, ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ మాదిగ, అంబేద్కర్ యువజన మండల అధ్యక్షులు మారాపెల్లి కొమురయ్య, ఎమ్మార్పీఎస్ మండల ప్రధానకార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కోశాధికారి మచ్చ పైడి మాదిగ, ఎం ఎస్ పి మండల ఉపాధ్యక్షులు ఎలుకటి నర్సయ్య మాదిగ, వికలాంగుల మండల అధ్యక్షులు కుమారస్వామి, వికలాంగుల మండల ప్రధానకార్యదర్శి కోండ్ర తిరుపతి,మాజీ ఉపసర్పంచ్ మచ్చ రాజయ్య, బొడ్డు రమేష్, ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మారాపెల్లి చిన్న కొమురయ్య మాదిగ, ఉద్దమారి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల మండల కో ఆర్డినేటర్‌గా తప్పెట రమేష్

### నర్సంపేట ఎమ్మెల్సీ ఎన్నికల కో ఆర్డినేటర్ సతీష్ రెడ్డి



**చెన్నారావుపేట, అక్టోబర్ 13 ( జనం సాక్షి ):** ఎమ్మెల్సీ ఎన్నికల మండల కో ఆర్డినేటర్‌గా కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, లింగాపురం గ్రామ మాజీ సర్పంచ్ తప్పెట రమేష్‌ను ఎన్నుకున్నట్టు నర్సంపేట ఎమ్మెల్సీ ఎన్నికల కో ఆర్డినేటర్ సతీష్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ సతీష్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. చెన్నారావుపేట మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తం రెడ్డి గెలుపుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు మద్దతు తెలిపి గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట, అమీనాబాద్ సొసైటీ చైర్మన్లు భూక్య గోపాల్ నాయక్, మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి, ఉప సర్పంచ్ దొంతి శ్రీను, సొసైటీ డైరెక్టర్ మంద యాకయ్య గౌడ్, మార్కెట్ డైరెక్టర్ కోరె కుమార స్వామి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు బండి హరీష్, ఉప సర్పంచ్ కొర్ర మోహన్, కుండె కుమార స్వామి, తోట రాము, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుపై కాంగ్రెస్ బీఎల్ఏలకు అవగాహన సదస్సు



**పరకాల, అక్టోబర్ 13, (జనంసాక్షి):** పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల పట్టణ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒంటేరు శ్రావణ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలోని బిఎల్ఏలు వారికి సంబందించిన బూతులలో తిరుగుతూ ఫామ్ 18లో ఎమ్మెల్సీ ఓటర్ల వివరాలు సేకరించి ఎలా నింపాలో బీఎల్ఏలకు వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కొయ్యాడ శ్రీనివాస్, సుధమల్ల రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ మేరుగు శ్రీశైలం గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం శివకుమార్‌తో పాటు పట్టణ బీఎల్ఏలు పాల్గొన్నారు.

## ఎలినో ప్రభావం ప్లాస్టిక్ పై ప్రభాశీ

# కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కూరి గౌతమ్



**ఎల్క తుర్తి అక్టోబర్ 14 జనం సాక్షి** తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలలో ప్రధానమైన సమస్య ప్లాస్టిక్లను వాడుకోవడం పై ఎలినో ప్రభావం ఉందని నిపుణులు నాయకులు తెలిపినప్పటికీ వాటిపై అన్వేషణ చేస్తూ సుదీర్ఘంగా ఆలోచన చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని అన్నారు దీనిపై విశ్లేషకులు ప్లాస్టిక్ వాడకం ప్రధాన సమస్యగా మారిందని వారు తెలిపినప్పటికీ ప్రాంత ప్రజలు ప్లాస్టిక్ వాడకం విరుద్ధంగా వ్యవహరించకపోవడం నాటి ప్రభుత్వం కూడా ప్లాస్టిక్ నిషేధించాలని తెలిపినప్పటికీ ప్రాంత ప్రజలు వివరించడంపై సమస్యగా మారిందనీ పాల పాకెట్ల నుండి చిన్న కూరగాయలకు మార్కెట్కు తరలించినావంటే ప్లాస్టిక్ కవర్లే నిత్యవసరంగా మారింది వాటితో పాటు ముఖ్యంగా,నేల కాలుష్యం: ప్లాస్టిక్ కవర్లు భూమిలో పేరుకుపోవడం వల్ల నేల నాణ్యత దెబ్బతింటుందని వ్యవసాయ భూముల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడం పంటల సాగుకు సమస్యగా మారుతుందనీ వ్యవసాయదారులు తెలిపారు.

**నీటి కాలుష్యం:** చెరువులు, కాలువల్లోకి చేరిన ప్లాస్టిక్ నీటి నాణ్యతను దెబ్బతీస్తుంది. సూక్ష్మ ప్లాస్టిక్ కణాలు ఆహారం, నీటి ద్వారా మానవ శరీరంలోకి చేరే ప్రమాదం ఉంది వాటితో పాటు దీర్ఘకాల వ్యాధులను పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి అని ఈ సందర్భంగా కట్కూరి గౌతం అన్నారు.

# చంద్రఘంట దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు





**పరకాల, అక్టోబర్ 13, (జనంసాక్షి):** పరకాల పట్టణంలోని కనకదుర్గమ్మ, మదన పోచమ్మ ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు అమ్మవారు చంద్రఘంట దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితులు మణిదీప్ శర్మ చేతుల మీదుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తక్కలపల్లి గీత-రాజు దంపతుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ క మిటీ సభ్యులు దేవునూరి మేఘనాథ్, నాగెల్లి రంజిత్, ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివప్రసాద్, పచ్చిక శంతన్ రెడ్డి, రాజేష్ గంగు, కృపేందర్ రెడ్డి, నిఖిల్, సాయి, వరప్రసాద్, రాకేష్, రాజేంద్రప్రసాద్, శివ పాల్గొన్నారు.

# నేటి విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడిని విజయవంతం చేయాలి

### అన్నదాతలు హాజరు కావాలి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి



**వెంకటాపూర్ (రామప్ప ), అక్టోబర్ 13(జనం సాక్షి ):-** రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న అకాల విద్యుత్ కోతలకు నిరసనగా ఈనెల 14వ తేదీన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టినట్టు ఆ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి తెలిపారు. ఈమెరక ఆయన మంగళవారం మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్ లో విలేకరులతో మాట్లాడారు.. మండలంలోని రైతులు పెద్ద ఎత్తున హాజరై సబ్ స్టేషన్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించి రైతులను ఆదుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ సర్కార్ కు బుద్ధి చెప్పేందుకే ఈ ముట్టడి కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. కావున,మండలంలోని రైతులు అధిక సంఖ్యలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# లింగగిరి ఉప సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి

### ఎంపిడివోకు ఫిర్యాదు చేసిన వార్డు సభ్యులు



**చెన్నారావుపేట, అక్టోబర్ 13 ( జనం సాక్షి):** లింగగిరి గ్రామ ఉపసర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని గ్రామ వార్డు సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో చెన్నారావుపేట ఎంపీడీవో వెంకట సాయి శివానంద్‌కు ఫిర్యాదు చేశారు. లింగగిరి గ్రామ పంచాయతీ వార్డు సభ్యురాలిగా ఎన్నికై ఉప సర్పంచ్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన సప్పిడి ప్రియాంక గత నాలుగు నెలలుగా జనరల్ బాడీ సమావేశాలకు గ్రామ సభలకు హాజరు కావడం లేదన్నారు. ఉప సర్పంచ్ సప్పిడి ప్రియాంకను తక్షణమే ఉప సర్పంచ్ విధుల నుండి తప్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లం సాగర్, తాడెం ప్రభాకర్, పెరుమాండ్ల సునీత, ఈసంపెల్లి మమత, కడగండ్ల ఎల్లమ్మ, పాల్గొన్నారు.

# పదవుల కంటే పార్టీనే ముఖ్యం ప్రజాసేవే పరమావధి

### కాంగ్రెస్ కోసం అంకితభావంతో పనిచేస్తున్న పరకాల నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్



**ఆత్మకూర్, అక్టోబర్ 13 (జనం సాక్షి):** పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్యే పార్టీ శ్రేణులకు స్ఫూర్తిగా నిలుస్తున్న నాయకుడుపదవులు శాశ్వతం కాదు. ప్రజల అభిమానం, పార్టీ పట్ల నిబద్ధతే నిజమైన గుర్తింపు. ఈ సూత్రాన్ని నమ్ముతూ కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నాయకుడు ఏరుకొండ రవీందర్ గౌడ్. పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండల పీఏసీఎస్ మాజీ చైర్మన్‌గా, ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ పరకాల నియోజకవర్గ అధ్యక్షుడిగా ఆయన పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. కష్టకాలంలోనూ కాంగ్రెస్ వెంటేకాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలోనూ పార్టీని వీడకుండా నమ్మిన సిద్ధాంతాల కోసం పనిచేయడం రవీందర్ గౌడ్ రాజకీయ ప్రస్థానంలో ప్రత్యేకతగా నిలుస్తోంది. రాజకీయంగా ఎన్నో ఒడిదొడుకులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా పార్టీ శ్రేయస్సు కోసం కృషి చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. పీఏసీఎస్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించిన అనంతరం పదవికి దూరమైనా, పార్టీకి మాత్రం దూరం కాలేదు. పదవుల కంటే పార్టీ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ముఖ్యమనే నమ్మకంతో ముందుకు సాగుతున్నారు. ఆపదలో ఆదుకునే గుణం.. ప్రజాసేవలో ముందడుగు కరోనా కష్టకాలంలో పేదలకు తనవంతు సహాయ సహకారాలు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. పాఠశాలకు శానిటేషన్ యంత్రాన్ని అందజేసి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఆత్మకూరు మండలంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా తనవంతు సాయం చేసేందుకు ముందుండే వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉంది. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అందుబాటులో ఉండటమే నిజమైన నాయకత్వమనే భావనతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా కృషిపరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి విజయానికి పార్టీ శ్రేణులతో కలిసి క్షేత్రస్థాయిలో కృషి చేశారు. ప్రజలను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ విధానాలను వివరించడంలో తనవంతు పాత్ర పోషించారు. పార్టీ విజయం సాధించడాన్ని వ్యక్తిగత విజయంగా భావిస్తూ, అనంతరం కూడా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి నాయకత్వంలో పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తున్నారు. అందరినీ కలుపుకొంటూ.. పార్టీ పటిష్ఠతకు కృషి పార్టీలో చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ కలుపుకొని ముందుకు సాగడం రవీందర్ గౌడ్ ప్రత్యేకతగా పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. నియోజకవర్గంలో జరిగే పార్టీ సమావేశాలు, కార్యక్రమాలకు హాజరవుతూ నాయకులు, కార్యకర్తలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఆయన పార్టీ పట్ల చూపుతున్న అంకితభావాన్ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్ష బాధ్యతలను అప్పగించింది.

**పార్టీ గుర్తిస్తుందనే ఆశాభావం:** పదవులు ఆశించి కాకుండా పార్టీ పట్ల విశ్వాసంతో, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్న నాయకులకు భవిష్యత్తులో తగిన గుర్తింపు లభిస్తుందని కాంగ్రెస్ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. పదవి ఉన్నప్పుడు ఒకలా.. లేనప్పుడు మరోలా కాకుండా ఎల్లప్పుడూ పార్టీ వెంటే నిలుస్తూ, ప్రజల మధ్య ఉంటూ సేవ చేయడమే తన లక్ష్యంగా ఏరుకొండ రవీందర్ గౌడ్ ముందుకు సాగుతున్నారు. పార్టీ పట్ల నిబద్ధత, ప్రజల పట్ల బాధ్యత, సేవ పట్ల అంకితభావం ఆయన రాజకీయ ప్రస్థానానికి ప్రత్యేక గుర్తింపునిస్తున్నాయి.

# ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈహెచ్ఎస్ పథకం అమలుకు థానా కమిటీ సభ్యుల అంగీకారం



**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 13 (జనం సాక్షి)** :హనుమకొండ జిల్లాలో గుర్తించిన ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలు చేసేందుకు థానా కమిటీ సభ్యులు అంగీకరించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, ఐఏఎస్ సమక్షంలో ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగుల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని, గుర్తించిన ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈహెచ్ఎస్ పథకాన్ని అమలు చేసేందుకు సంబంధిత ఆసుపత్రుల యాజమాన్యాలు సహకరించాలని సూచించారు. ఈ పథకం ద్వారా అర్హులైన ఉద్యోగులు మెరుగైన వైద్య సేవలు పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, హనుమకొండ జిల్లాలో గుర్తించిన ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈహెచ్ఎస్ పథకం అమలుకు థానా కమిటీ సభ్యులు అంగీకరించడం సంతోషకరమని తెలిపారు. పథకం అమలుకు సంబంధించి అవసరమైన నిబంధనలు, మార్గదర్శకాలను పాటిస్తూ ఉద్యోగులకు వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో థానా కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాకేష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమేష్ సభ్యులు డాక్టర్ విజయ్‌చందర్ రెడ్డి, డాక్టర్ విజయ్, డాక్టర్ బి మోహన్ రావు అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణే మన లక్ష్యంగా పని చేయాలి : జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజల రక్షణే లక్ష్యంగా, నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లాలో నేరాల పరిస్థితి, పోలీస్ స్టేషన్ల పనితీరు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి కేసును బాధ్యతగా తీసుకుని బాధితులకు సత్వర న్యాయం అందించాలని స్పష్టం చేశారు. గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసి పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, పటిష్టమైన ఆధారాలతో దర్యాప్తు చేపట్టాలని సూచించారు. మిస్సింగ్ కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తప్పిపోయిన వ్యక్తుల ఆచూకీ గుర్తించాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారులపై నేరాలను తీవ్రంగా పరిగణించాలని, పోక్సో కేసుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. దొంగతనాల నివారణకు రాత్రి గస్తీ ముమ్మరం చేయాలని, అనుమానిత ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయాలని, గత కేసుల్లో నిందితులను గుర్తించి సొత్తు రికవరీ చేయాలని సూచించారు. సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలను సమర్థవంతంగా వాడుకోవాలని, సీసీటీఎన్ఎస్ లో కేసుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, గంజాయి అక్రమ రవాణా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని, సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీలు ఏ.సంపత్ రావు, సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు పాత బస్టాండ్‌లో ప్రతి ఆర్టీసీ బస్సు ఆగేలా చర్యలు తీసుకోవాలి

### టిడిపి పరకాల నియోజకవర్గం బాధ్యులు కందుకూరి నరేష్



**ఆత్మకూరు, అక్టోబర్ 13 (జనం సాక్షి):** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద హనుమకొండ డిపో--1, వరంగల్ డిపో--2కు చెందిన ఆర్టీసీ బస్సులన్నీ ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ తెలుగుదేశం పార్టీ పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్ మంగళవారం రోజు ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎంని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం (మెమోరాండం) సమర్పించారు. ఆత్మకూరు పాత బస్టాండ్ మీదుగా ప్రయాణించే హనుమకొండ డిపో--1, వరంగల్ డిపో--2 బస్సులు ప్రతి ఒక్కటీ బస్టాండ్ వద్ద ఆగకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యపై గతంలో పలుమార్లు డిపో--1, డిపో--2 డిపో మేనేజర్లకు తెలియజేసినప్పటికీ, ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోకపోవడంతో మంగళవారం రోజు డిప్యూటీ ఆర్ఎంని కలిసి తెలుగుదేశం పార్టీ తరఫున వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. వినతిపత్రంపై డిప్యూటీ ఆర్ఎం సానుకూలంగా స్పందించి, ఆత్మకూరు పాత బస్టాండ్ వద్ద ప్రతి ఆర్టీసీ బస్సు ఆగేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కందుకూరి నరేష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షులు మరిగిద్దె రజేశ్వర్ రావు , మండల నాయకులు నల్ల రవి పాల్గొన్నారు.

## భూముల రీ-సర్వేను వేగవంతం చేయాలి - కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, **అక్టోబర్ 13** (జనంసాక్షి): భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల అధికారులతో రీ-సర్వే, 22-ఏ, జీఓ నం.59 తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మండలంలో రెండు గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపట్టాలని, ఇందుకోసం రెండు ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు చేసి సమాంతరంగా సర్వే కొనసాగించాలని సూచించారు. మండల స్థాయిలో తహశీల్దార్, ఆర్ఐ, జూనియర్ అసిస్టెంట్, లైసెన్స్ సర్వేయర్, పంచాయతీ అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్నారు. నిర్దేశిత కార్యాచరణ ప్రణాళిక ప్రకారం పనులు జరిగేలా చూసి ప్రతిరోజూ పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. 22-ఏ జాబితాలోని భూముల విషయంలో ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రభుత్వ భూముల్లోని ఓపెన్ ప్లాట్లు, ఇళ్లు, ఫ్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకోవాలని, జీఓ 59 కింద వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు. సింగరేణి భూముల క్రమబద్ధీకరణలో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్ దరఖాస్తులను ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ ప్రజల భూ సమస్యలను సకాలంలో పరిష్కరించాలని, పురోగతి నివేదికలు ఎప్పటికప్పుడు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమకుమారి, అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## ఎలినో ప్రభావం ప్లాస్టిక్ పై ప్రభావం ఉందా అవును అంటున్నా నిపుణులు

- భవిష్యత్ తరాలకు కలిగే ప్రధాన నష్టాలు
- ప్లాస్టిక్‌పై ప్రధాన లక్షణాలు నీటి నిల్వలు లేకపోవడంచెట్లును తొలగించడం





**ఎల్క్ తుర్తి అక్టోబర్ 14 జనం సాక్షి** తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలలో ప్రధానమైన సమస్య ప్లాస్టిక్ ను వాడుకోవడం పై ఎలినో ప్రభావం ఉందని నిపుణులు తెలిపినప్పటికీ వాటిపై అన్వేషణ చేస్తూ సుదీర్ఘంగా ఆలోచన చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో కాకుండా పట్టణ ప్రాంతాలలో ప్లాస్టిక్ వాడకం ఎక్కువగా ఉందని ప్రజలు తెలియజేస్తున్నారు దీనిపై విశ్లేషకులు ప్లాస్టిక్ వాడకం ప్రధాన సమస్యగా మారిందని వారు తెలిపినప్పటికీ ప్రాంత ప్రజలు ప్లాస్టిక్ వాడకం విరుద్ధంగా వ్యవహరించకపోవడం నాటి ప్రభుత్వం కూడా ప్లాస్టిక్ నిషేధించాలని తెలిపినప్పటికీ ప్రాంత ప్రజలు వివరించడంపై సమస్యగా మారింది పాల పాకెట్ల నుండి చిన్న కూరగాయల మార్కెట్ కు తరలించినావంటే ప్లాస్టిక్ కవర్లే నిత్యవసరంగా మారింది వాటితో పాటు ముఖ్యంగా,లినేల కాలుష్యం: ప్లాస్టిక్ కవర్లు భూమిలో పేరుకుపోవడం వల్ల నేల నాణ్యత దెబ్బతి తింటుందని వ్యవసాయ భూముల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడం పంటల సాగుకు సమస్యగా మారుతుందనీ వ్యవసాయదారులు తెలిపారు.

**నీటి కాలుష్యం**

చెరువులు, కాలువల్లోకి చేరిన ప్లాస్టిక్ నీటి నాణ్యతను దెబ్బతీస్తుంది. సూక్ష్మ ప్లాస్టిక్ కణాలు ఆహారం, నీటి ద్వారా మానవ శరీరంలోకి చేరే ప్రమాదం ఉంది వాటితో పాటు దీర్ఘకాల వ్యాధులను పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి వ్యవసాయదారులకు మోకాళ్ళ నొప్పులు కంటి సమస్య పంటి సమస్యతో పాటు మెదడుకు సంబంధించిన వ్యాధులను ఏర్పాటు చేసే అవకాశాలు ప్లాస్టిక్ కవర్లలో కవర్లతో కనిపిస్తున్నాయి.

**జంతువులపై మానవ ఆరోగ్యంపై ప్రభావం ఉంది**

ప్లాస్టిక్ వ్యర్థాలను బహిరంగంగా కాల్చడం వల్ల హానికరమైన పొగ, కాలుష్యకారకాలు విడుదల కావచ్చు. దీనివల్ల ప్రజల ఆరోగ్యానికి, ముఖ్యంగా పిల్లలు, వృద్ధుల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని నిపుణులు తెలిపినప్పటికీ ప్రాంత ప్రజలు కూరగాయలకు పాలకు మార్కెట్ కు పోవాలన్న గోనె సంచులు తీసుక పోకుండా విద్య వేత్తలు కూడా ప్లాస్టిక్ పై ఆధార పడినట్లు చరిత్ర చెపుతుంది దీనికి కారణం మానవ మనుగడకు ప్రమాదం పొంచి ఉందని అర్థం కారణం ఎలినో అని చెప్పొచ్చు..

## బతుకమ్మ నిమజ్జన ఘాట్ల పరిశీలన

### నిమజ్జన ఘాట్లను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు



**మంగపేట అక్టోబర్ 13(జనంసాక్షి)** మండలంలోని చెరుపల్లి, తిమ్మంపేట గ్రామాల్లో సద్దుల బతుకమ్మ నిమజ్జన ఘాట్ల ఏర్పాట్ల కోసం చెరువుల వద్ద అనువైన స్థలాలను కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు నాయకులతో కలిసి పరిశీలించారు. సద్దుల బతుకమ్మ నిమజ్జనానికి తరలివచ్చే మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అందుకు అనువైన వసతులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఆడపడుచుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు సంతోషంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకునేందుకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రకృతిలో లభించే రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించి, సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ పండుగ మన ఆత్మీయతకు ప్రతీక అని కొనియాడారు. చెరువుల వద్ద బతుకమ్మ నిమజ్జన ఘాట్లను పరిశీలించి, మహిళలకు లైటింగ్, భద్రత తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు, నాయకులకు సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ సీనియర్ నాయకులు చిన్నపెల్లి రాంబాబు, దిడ్డి లక్ష్మీ నరసయ్య, శానం సత్యనారాయణ, ఆక సతీష్, దుర్గం శివప్రసాద్, దుర్గం బిక్షపతి, బొంబోతుల మురళి, పూజారి సురేందర్, ముక్కెర రాజు, బొలుగొడ్డు సందీప్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాలి

- వెంకటాపూర్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఒద్దుల మురళీ
- టీజేఏ ములుగు జిల్లా అధ్యక్షుడు సతీష్‌కి ఘన సన్మానం



**వెంకటాపూర్ (రామప్ప ), అక్టోబర్ 13(జనం సాక్షి ):-** తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) ములుగు జిల్లా అధ్యక్షులుగా వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బేతి సతీష్ యాదవ్ ఎన్నిక కావటం అభినందనీయమని వెంకటాపూర్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు ఓద్దుల మురళీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్‌లో వెంకటాపూర్ జర్నలిస్టులు బేతి సతీష్ యాదవ్‌ను శాలువలతో ఘనంగా సన్మానించటంతో పాటు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఓద్దుల మురళీ మాట్లాడుతూ. తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులుగా వెంకటాపూర్ మండలానికి చెందిన బేతి సతీష్ యాదవ్ ఎన్నిక కావడం అభినందనీయమని ఆయన కొనియాడారు. యూనియన్ నాయకుడిగా జర్నలిస్టుల సంక్షేమం కోసం సతీష్ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ సెమిస్టర్ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన వెంకటాపూర్ జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో వెంకటాపూర్ జర్నలిస్టులు బిక్షపతి, రామకృష్ణ,విక్రమ్, వినీల్,రఫీ,సంపత్, సారంగం, రమేష్, కుమార్, యోగి తదితరులు పాల్గొన్నారు.

## 21 నుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు

### ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** అక్టోబర్ 21 నుంచి 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. జిల్లాలోని అన్ని స్టేషన్లలో ఓపెన్ హౌస్, పోలీసులు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, యువతకు షార్ట్ ఫిల్మ్, ఫోటోగ్రఫీ పోటీలు, రక్తదాన శిబిరాలు, ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. పోటీలకు ఎంట్రీలు అక్టోబర్ 23లోగా స్పెషల్ బ్రాంచ్ లో అందజేయాలని, అక్టోబర్ 21న హెడ్ క్వార్టర్స్ లో స్మృతి పరేడ్ నిర్వహిస్తామని తెలిపారు.

# అక్రమ ఇసుక డంప్ సీజ్



**రేగొండ,కొత్తపల్లి గోరి,అక్టోబర్ 13( జనం సాక్షి):** చెన్నాపూర్ గ్రామ శివారులోని ప్రైవేట్ స్థలంలో అక్రమంగా ఇసుక డంప్ నిల్వలను మంగళవారం అధికారులు సీజ్ చేశారు.అక్రమ నిల్వలపై సమాచారం అందుకున్న ఎస్సై త్రిలోక్ నాథ్ రెడ్డి,తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజలక్ష్మి తన సిబ్బందితో పాటు పోలీస్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి తనిఖీ నిర్వహించారు. అక్కడ అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంప్‌ను గుర్తించి, పంచనామా నిర్వహించిన అనంతరం సీజ్ చేశారు. అనుమతులు లేకుండా ఇసుకను నిల్వ చేయడం, అక్రమంగా తరలించడం లేదా విక్రయించడం చట్టవిరుద్ధమని అధికారులు తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ "అక్రమంగా ఇసుకను నిల్వ చేసి, తరలించి లేదా విక్రయించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు" అని హెచ్చరించారు. ప్రజలు అక్రమ ఇసుక తవ్వకాలు, నిల్వలు మరియు రవాణా గురించి సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ మరియు రెవెన్యూ అధికారులకు తెలియజేయాలని అధికారులు సూచించారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం

### విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం చేస్తున్నా ఎంఈఓ




**బయ్యారం అక్టోబర్ 13 (జనం సాక్షి)** మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో - బేటీ పఢావో కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోనిబాలికల ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు లావణ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, మండల విద్యాధికారి లక్ష్మణ్ రావు మాట్లాడుతూ బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.బాలికల రక్షణ, విద్య, సాధికారత, లింగ సమానత్వంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. బాలికలు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని, వారికి సమాన అవకాశాలు కల్పించాలని, బాలికల పట్ల వివక్షను రూపుమాపి వారి ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. బాలికల్లో సృజనాత్మకతను పెంపొందించడం,బాలికల విద్య, హక్కులపై అవగాహన కల్పించే ఉద్దేశంతో 'బేటీ బచావో - బేటీ పఢావో' అంశంపై డ్రాయింగ్, పాటలపోటీలనునిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో-ఆర్డినేటర్ మహేశ్వరి, అరుణ, సంధ్యారాణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పరకాల ఆర్డీఓ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు



**పరకాల, అక్టోబర్ 13 (జనంసాక్షి):** పరకాల ఆర్డీఓ కార్యాలయంలో తొలిసారిగా బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో ఆత్మకూరు మండలం మొదటి బహుమతి, పరకాల ఆర్డీఓ కార్యాలయం రెండో బహుమతి, నడికూడ మండలం మూడో బహుమతి సాధించాయి. కార్యక్రమంలో పలువురు తహసీల్దార్లు (ఎమ్మార్వోలు), అధికారులు పాల్గొని బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అధికారులంతా కలిసి ఘనంగా నిర్వహించడంతో కార్యాలయ ప్రాంగణంలో పండుగ సందడి నెలకొంది.

# ఎల్నినోతో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగింది

### విద్యుత్ శాఖ ఎస్ఈ సదానందం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఎల్నినో ప్రభావం, లోటు వర్షపాతం, సుదీర్ఘ ఎండలతో టీజీఎన్పీడీసీఎల్ భూపాలపల్లి సర్కిల్ పరిధిలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగిందని విద్యుత్ శాఖ ఎస్ఈ ఎన్.సదానందం తెలిపారు. మంగళవారం ఆయన వివిధ ట్రాన్స్ ఫార్మర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మోటార్లు నిరంతరం నడవడం, ఏసీలు, కూలర్ల వాడకం పెరగడంతో విద్యుత్ వ్యవస్థపై అదనపు భారం పడుతోందన్నారు. 2025 తో పోలిస్తే జూలై, ఆగస్టులో 33 శాతం, సెప్టెంబర్ లో 91 శాతం, అక్టోబర్ 1-12 వరకు 26 శాతం పెరిగింది. సెప్టెంబర్ లో గరిష్ఠ డిమాండ్ 222.88 మెగావాట్లకు చేరింది. అక్టోబర్ లో రోజువారీ వినియోగం 2025లో 18.72 మిలియన్ యూనిట్లు ఉండగా, 2026లో 39.10 మిలియన్ యూనిట్లకు పెరిగిందని చెప్పారు. అక్టోబర్ మొదటి 8 రోజుల్లో వినియోగం ఆకస్మికంగా పెరగడంతో డీటీఆర్‌లు అధిక భారాన్ని ఎదుర్కొంటున్నాయని, వేడి కారణంగా థర్మల్ వైఫల్యాలు వస్తున్నాయని తెలిపారు. వ్యవసాయ ఫీడర్లలో మోటార్లు ఒకేసారి స్టార్ట్ కావడంతో ఇన్ రష్ కరెంట్ పెరిగి ట్రాన్స్ ఫార్మర్లపై ఒత్తిడి పెరుగుతోందన్నారు. టీజీఎన్పీడీసీఎల తరుపున 24 గంటల కంట్రోల్ రూమ్‌లు, ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారుల నియామకం, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్లు సిద్ధం చేశామన్నారు. ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నంబర్ 1912 అందుబాటులో ఉందన్నారు. డిసెంబర్ 2023 నుంచి సెప్టెంబర్ 2026 వరకు సర్కిల్ లో 3 కొత్త 33/11 కేవీ సబ్ స్టేషన్లు, 97.2 కి.మీ 33 కేవీ లైన్లు, 457 కి.మీ 11 కేవీ, ఎల్టీ లైన్లు, 825 డీటీఆర్ లు, 7 పీటీఆర్ లు, 25 కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేశామన్నారు. మరో 6 సబ్ స్టేషన్లు మంజూరయ్యాయని, 8 ఇంటర్ లింకింగ్ లైన్లలో 80 కి.మీ పనులు పూర్తయ్యాయని తెలిపారు. 2027 వేసవి ప్రణాళికలో 6 సబ్ స్టేషన్లు, 7 పీటీఆర్ లు, 6 కొత్త 33 కేవీ ఫీడర్లు, 122 డీటీఆర్ లు, 100 కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేస్తున్నామని ఎస్ఈ పేర్కొన్నారు.

# మెడికల్ షాపులపై పోలీసు, డ్రగ్ ఇన్స్పెక్టర్ల తనిఖీ

- మెడికల్ షాపుల్లో తనిఖీలు • బిల్లుల విషయంలో నిర్లక్ష్యమా
- మందులు కొంటే బిల్లు ఇవ్వడం లేదంటున్న ప్రజలు
- 2025 నాటి బిల్లుల్లోనూ పూర్తిస్థాయి వివరాలు లేవని సమాచారం
- డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలపై అధికారిక వివరణ కరువు



**గోవిందరావుపేట అక్టోబర్13( జనం సాక్షి):** మందుల విక్రయాల్లో నిబంధనలు పాటిస్తున్నారా? వినియోగదారులకు కొనుగోలు చేసిన మందులకు బిల్లులు అందిస్తున్నారా? మందుల కంపెనీలు, ధరలు, గడువు తేదీల వివరాలను సక్రమంగా నిర్వహిస్తున్నారా? అనే అంశాలపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పస్రా గ్రామస్తులు కోరుతున్నారు.గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామంలో ఎస్సై ఎస్.కె. తాజుద్దీన్ పర్యవేక్షణలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పావని మెడికల్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా షాపుల్లో విక్రయిస్తున్న సిరప్‌లు, టాబ్లెట్లు, ఇతర ఔషధాలకు సంబంధించిన వివరాలను పరిశీలించడం జరిగింది. మెడికల్ షాపుల నిర్వాహకులు నిబంధనల ప్రకారం వ్యవహరించాలని, మందుల విక్రయాలకు సంబంధించిన రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

**మందులు కొంటే బిల్లు ఎక్కడ**

పస్రాలోని కొన్ని మెడికల్ షాపుల్లో మందులు కొనుగోలు చేసిన వినియోగదారులకు బిల్లులు అందించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మందులు కొనుగోలు చేసిన ప్రతిసారీ బిల్లు ఇవ్వాలని, దీనివల్ల మందుల ధరలు, కొనుగోలు వివరాలు తెలుసుకోవడంతో పాటు అవసరమైనప్పుడు ఆధారంగా ఉపయోగపడుతుందని ప్రజలు పేర్కొంటున్నారు.మరోవైపు, తనిఖీల సందర్భంగా ఒక మెడికల్ షాపులో 2025 సంవత్సరానికి సంబంధించిన బిల్లుల్లో పూర్తిస్థాయి వివరాలు లేవని అధికారులు గుర్తించి నిర్వాహకుడిని మందలించినట్లు సమాచారం. అయితే ఈ అంశంపై అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది.

**అధికారుల తనిఖీలు ఫలితాన్నిస్తాయ**

మెడికల్ షాపుల్లో తనిఖీలు నిర్వహించడం ఒక్కటే కాకుండా, మందుల కొనుగోలుదారులకు బిల్లులు అందిస్తున్నారా? ఔషధాల కొనుగోలు, విక్రయ రికార్డులు సక్రమంగా ఉన్నాయా? నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటున్నారా? అనే అంశాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.ఈ వ్యవహారంపై వివరణ కోరేందుకు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పావనిని చరవాణి ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ స్పందన లభించలేదని సమాచారం. సంబంధిత అధికారులు స్పందించి తనిఖీల వివరాలను వెల్లడించడంతో పాటు, ప్రజలకు మందుల కొనుగోలుపై బిల్లులు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వాలి - మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చెల్పూర్ లో ఎన్ హెచ్-353 పై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు ధర్నా చేశారు. ధర్నాకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మద్దతు తెలిపారు. విద్యుత్ కోతలు, లో వోల్టేజీతో మోటార్లు కాలిపోతున్నాయని, వరి, మిర్చి పంటలు ఎండే ప్రమాదం ఉందని, కనీసం 16 గంటలైనా కరెంట్ ఇవ్వాలని గండ్ర డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చామని గుర్తు చేశారు.

# ఘనంగా కామ్రేడ్ గుండా మల్లేష్ 6వ వర్ధంతి

## లారీ క్లీనర్ నుండి ఎమ్మెల్యే వరకు ఎదిగిన నిరాడంబర నాయకుడు

## తాండూరులో సిపిఐ ఆధ్వర్యంలో ఘన నివాళులు, ప్రదర్శన



**తాండూర్, అక్టోబర్ 13(జనం సాక్షి)** బెల్లంపల్లి నియోజకవర్గ తొలి ఎమ్మెల్యే, నిరాడంబర ప్రజానేత కామ్రేడ్ గుండా మల్లేష్ 6వ వర్ధంతి వేడుకలను మంచిర్యాల జిల్లా తాండూరు మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ తాండూరు మండల కార్యదర్శి కొండు బానేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.తొలుత మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ ముందున్న కామ్రేడ్ గుండా మల్లేష్ స్థూప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తాండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజానాట్యమండలి కళాకారులతో కలిసి ఐబి చౌరస్తా ఫ్లైఓవర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ అమరజీవి గుండా మల్లేష్ చిత్రపటానికి పూలదండలు వేసి నల్లనేలపై విప్లవ రాగాలు పలికిస్తూ ఘనంగా స్మరించుకున్నారు.

**లారీ క్లీనర్ నుండి శాసనసభ వరకు**

ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి కొండు బానేష్ మాట్లాడుతూ.. గుండా మల్లేష్ మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం రేచిని గ్రామంలో 14 జూలై 1947న జన్మించారని, హెచ్ఎస్సి వరకు చదువుకున్నారని తెలిపారు. 1967-68 కాలంలో బెల్లంపల్లిలో లారీ ట్రాన్స్‌పోర్ట్‌లో క్లీనర్ కమ్ డ్రైవర్‌గా పనిచేస్తూ, వేతనాల కోసం జరిగిన కార్మిక ఉద్యమానికి నాయకత్వం వహించడం ద్వారా ఆయన రాజకీయ రంగప్రవేశం జరిగిందన్నారు. అనంతరం సింగరేణి కార్మికుడిగా పనిచేస్తూ 1972లో సిపిఐలో చేరి పూర్తిస్థాయి భూపోరాటాలు, ప్రజా ఉద్యమాల్లో మమేకమయ్యారని గుర్తుచేశారు. పోరాటాలే ఊపిరిగా 4 సార్లు ఎమ్మెల్యేగా విజయం:ఉద్యమమే ఊపిరిగా బతికిన మల్లేష్ 1978లో ఆసిఫాబాద్ నుండి తొలిసారి పోటీ చేసి ఓడిపోయినప్పటికీ.. ఆ తర్వాత 1983, 1985, 1994 ఎన్నికల్లో భారీ విజయాలు సాధించారు. అనంతరం కొత్తగా ఏర్పడిన బెల్లంపల్లి నియోజకవర్గం నుండి 2009లో పోటీ చేసి తొలి ఎమ్మెల్యేగా రికార్డు సృష్టించారు. మొత్తం 8 సార్లు పోటీ చేసి 4 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన బికెఎంయు జాతీయ ఉపాధ్యక్షుడిగా, రాష్ట్ర అధ్యక్షుడిగా, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ సంఘాల్లో జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు నిర్వహించారని కొనియాడారు. 1981లో బెల్లంపల్లిలో జరిగిన ఓ యువతి అత్యాచారం కేసుపై ఆయన చేసిన పోరాటం, రైతాంగ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా సాగించిన ఉద్యమాలు మరువలేనివన్నారు.

**పార్టీలకతీతమైన నిరాడంబర జీవనం:**

నాలుగు సార్లు ఎమ్మెల్యేగా చేసినా గుండా మల్లేష్ ఏనాడూ హంగు, ఆర్భాటాలకు పోలేదని, అవినీతికి ఆమడ దూరంలో ఉంటూ సాదాసీదా నిరాడంబర జీవితాన్ని గడిపారని బానేష్ పేర్కొన్నారు. ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరి కష్టాలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించేవారని, ఎన్నికల తర్వాత రాజకీయాలు పక్కనబెట్టి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని చెప్పే గుణమున్నందునే ఆయనంటే అన్ని పార్టీల వారికీ అభిమానమని కొనియాడారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు:**

ఈ నివాళులర్పించిన వారిలో సిపిఐ తాండూర్ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ వాసాల నాగరాజు, కోశాధికారి పట్టి శంకర్, గ్రామ కార్యదర్శులు దాసరి లక్ష్మి (తంగాళ్ళపల్లి), కొండు సాయికుమార్ (చంద్రపల్లి), ఇందారపు రాజేష్ (తాండూర్), కొడిపాక భాస్కర్ (అచలాపూర్), ఎర్ల గోపాల్ (నీలాయపల్లి), ఎలిగేటి భీమేష్ (బోయపల్లి), మండల కార్యవర్గ సభ్యులు సముద్రాల ఆనంద్ ఉన్నారు. అలాగే పార్టీ శ్రేణులు, మహిళా నాయకులు మీసాల సన్యాసి, ఈర్ల మల్లక్క, సైదం సుమలత, వీరభత్తుల రజిత, మహంకాళి పద్మజ, కోడిమల లావణ్య, ఉడుత తార, దుర్గం రాజు భాయి, ఉయ్యాల లక్ష్మి, పీక రామ మల్లమ్మ, కొమురక్క, బూమ్ కూర మంజుల, ఈశ్వరమ్మ, సుంకర లక్ష్మి, పోతుల వేణి విజయ, రాదండి నాగలక్ష్మి, సుంకరి నిర్మల, ఉప్పరి మొండెమ్మ, గోమాస లక్ష్మి, సుప్రియ, కొమ్ముల సత్యవతి, పంబాల సరిత, ఏర్నాగి లక్ష్మి, సూరం సాయి రాణి, తాండూరి సంతరి, బొందుగుల నరేష్, సదానందం, శ్రీను, గోగు మల్లయ్య, ఠాకూర్ శ్యాంసింగ్, పిల్లల రామస్వామి, గుండేటి రాజలింగు, పుప్పాల అశోక్, షబ్బీర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకల్లో మహిళల భద్రతకు షీ టీమ్ ప్రత్యేక నిఘా

## ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు జిల్లా ఎస్పీ నితికా పంత్




**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13(జనంసాక్షి ):** బతుకమ్మ వేడుకల సందర్భంగా మహిళల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ బృందం ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టింది. ఆసిఫాబాద్ పట్టణంలోని బతుకమ్మ వేడుకలు నిర్వహించే ప్రాంగణంతో పాటు బెస్తవాడ, బనారవాడ,మేకల వాడ కాలనీలలో షీ టీమ్ సిబ్బంది మఫ్టీలో నిఘా ఏర్పాటు చేశారు. మహిళలను వేధించడం,ఈవ్ టీజింగ్‌కు పాల్పడటం వంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతూ,రద్దీగా ఉండే ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. మహిళలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొని,తమ కుటుంబ సభ్యులతో కలిసి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని పోలీసులు సూచించారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ షీ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పత్తి సాగుపై అవగాహన

# రైతులకు స్ప్రే మందుల పంపిణీ



**రెబ్బెన,అక్టోబర్13(జనం సాక్షి):** పత్తి ఉత్పాదకత పెంపు లక్ష్యంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. రెబ్బెన మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం 2026--27 సంవత్సరానికి సంబంధించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పత్తి పంటలో అధిక దిగుబడులు సాధించేందుకు అనుసరించాల్సిన ఆధునిక సాగు మెళకువలను అధికారులు వివరించారు. పంటల మార్పిడి విధానంతో భూసారాన్ని కాపాడుకోవడంతోపాటు ఉత్పత్తిని పెంచుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా రైతులకు అవసరమైన స్ప్రే మందులను పంపిణీ చేశారు. రైతులు శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ పంటలను సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ దిలీప్, ఏఈఓ అలేఖ్య తోపాటు రాజు మాణిక్యరావు తిరుపతి మొండయ్య పాల్గొన్నారు.

# జలసిరి పనులు ముమ్మరం

## ఖైరి గ్రామ పంచాయతీలో నీటి సంరక్షణ పనులకు శ్రీకారం



**కెరమెరి, అక్టోబర్ 13 (జనంసాక్షి)** కెరమెరి మండలంలోని ఖైరి గ్రామ పంచాయతీలో జలసిరి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రభుత్వ ఆదేశాలు, జిల్లా పాలనాధికారి (కలెక్టర్) ఆదేశాల మేరకు ప్రతి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద నిరంతరాయంగా కందకాల పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ప్రతి పంచాయతీలో 50 మంది కూలీలు పని చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. నీటి నిల్వ, నీటి సంరక్షణలో భాగంగా అతి తక్కువగా నమోదవుతున్న వర్షపు నీటిని ఒడిసిపట్టి, భూగర్భ జలాలను పెంచేందుకు ఈ కందకాల పనులు ఎంతగానో దోహదపడతాయని అధికారులు తెలిపారు. ఖైరి గ్రామ పంచాయతీలో జరుగుతున్న పనులను సాంకేతిక సహాయకులు అరవింద్, మెట్ పర్పుల్ పర్యవేక్షిస్తూ పనులను వేగవంతం చేస్తున్నారు. కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు నీటి సంరక్షణ లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

## బుగులు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న దేవాలయ కమిషనర్



**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 13 ( జనం సాక్షి ) :** చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వెంక టేశ్వర స్వామిని దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ కమిషనర్ ఎం హనుమంతరావు దంపతులు దర్శనం చేసుకున్నారు. వివిధ దేవాల యాల సందర్శనలో భాగంగా చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయంను కమిషనర్ హనుమంతరావు దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ కుటుంబ సమేతంగా దర్శించుకొనుట జరిగినది. వీరికి దేవాలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి అర్చన, తీర్థ ప్రసాద వితరణ, వేద ఆశీర్వచనం అందించు ట జరిగినది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణా ధికారి బి లక్ష్మీ ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ సిహెచ్ రాజేందర్ రెడ్డి, ప్రధాన అర్చకుడు బి రవీం దర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, చెరువు ఆదిత్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణ వైపు

# బాదన్‌కుర్తి స్టీల్ బ్యాంక్ ప్రారంభం




**ఖానాపూర్ అక్టోబర్ 13 (జనం సాక్షి)** మండలంలోని బాదన్‌కుర్తి గ్రామపంచాయతీలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ విస్తర్ల వినియోగం పై నిషేధ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మంగళవారం ప్లాస్టిక్ విస్తరాకుల వాడకాన్ని పూర్తిగా నిషేధిస్తూ, నూతనంగా ఏర్పాటుచేసిన స్టీల్ బ్యాంక్ ను ఎంపీడీవో రాధా రాథోడ్ సర్పంచ్ పార్షపు పురోహితతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామపంచాయతీలో జరిగే ఎలాంటి శుభకార్యాలైనా ప్లాస్టిక్, థర్మోకోల్ పాత్రలకు బదులుగా స్టీల్ బ్యాంకు పాత్రలను మాత్రమే వాడాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. పర్యావరణ హితం కోసం ముందడుగు వేసి స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేసిన సర్పంచ్ పార్షపు రోహిత ను ఎంపీడీవో రాధా రాథోడ్ ప్రత్యేకంగా అభినందించారు. గ్రామస్తుల విన్నపం మేరకు కెనాల్ వద్ద దట్టంగా పెరిగిన పొదలను వి బి జి రాంజీ పథకం ద్వారా త్వరలోనే తొలగించి శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, విబిజి రాంజీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తంగళ్ళపల్లిలో ఘనంగా అన్నప్రసాద వితరణ

### శోభాయమానంగా అన్నపూర్ణ దేవి అలంకారం



**తాండూర్, అక్టోబర్ 13(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా తాండూరు మండలం కిష్టంపేట్ పరిధిలోని తంగళ్ళపల్లి గ్రామ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ కనకదుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు అమ్మవారు శ్రీ మాత అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు శోభాయమానంగా దర్శనమిచ్చారు. ఈ పరమ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని గ్రామానికి చెందిన శ్రీమతి శ్రీ మేఘా-శంకర్ గౌడ్, మరియు జ్యోతి సాయి-సృజన్ గౌడ్ గార్ల ఆర్థిక సౌజన్యంతో ఆలయ ప్రాంగణంలో భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమం (అన్నదానం) నిర్వహించారు. అంతకుముందు, అన్నపూర్ణ దేవి అమ్మవారికి మాత స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి భక్తిశ్రద్ధలతో మంగళహారతులు సమర్పించారు. మాత స్వాముల ప్రత్యేక పూజలు, మంగళధ్వనులతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో విరసిల్లాయి.తంగళ్ళపల్లి, కిష్టంపేట్ పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. దాతల ఉదారత, మాత స్వాముల సంపూర్ణ భాగస్వామ్యంతో ఈ మూడవ రోజు నవరాత్రి మహోత్సవ కార్యక్రమం అత్యంత విజయవంతమైందని ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు..

# గ్రీన్ ఫీల్డ్ హైవే పనులపై రైతుల ఆందోళన

### అధికారులకు, రైతులకు మధ్య వాగ్వాదం




**పరకాల, అక్టోబర్ 13, (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా పరకాల మండలం పోచారం వెల్లంపల్లి వద్ద గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పనుల విషయంలో ఉద్రిక్తత నెలకొంది. పెండింగ్ లో ఉన్న భూముల్లో రోడ్డు పనులు ప్రారంభించేందుకు గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు, స్థానిక రెవెన్యూ అధికారులు అక్కడికి రావడంతో భూ నిర్వాసిత రైతులకు, అధికారులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. సరైన పరిహారం ఇవ్వకుండా రోడ్లు ఎలా వేస్తారు?" అంటూ రైతులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట చేతికొచ్చే సమయంలో పనులు చేపడితే తీవ్రంగా నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పూర్తిగా వ్యతిరేకిస్తున్నప్పటికీ, పచ్చని పంట పొలాల మధ్య నుంచి రోడ్డు పనులు కొనసాగించడంపై స్థానిక రైతులు మండిపడ్డారు. చివరకు పంట నష్టపరిహారం అందిస్తామని అధికారులు హామీ ఇచ్చి, పంటలను తొలగించి రోడ్డు పనులను ప్రారంభించారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీ-సర్వే: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 13, జనం సాక్షి** భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడంతో పాటు భూముల హద్దులను పక్కాగా నిర్ధారించి, భూ రికార్డులలో పారదర్శకత లక్ష్యంగా ప్రభుత్వం రీ-సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండలం కోనంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సుకు మండల తహసిల్దార్ మల్లికార్జున్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే లో భాగంగా జిల్లాలోని ప్రతి మండలంలో తొలి విడతగా 2 గ్రామాలను ఎంపిక చేసి ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాత భూ రికార్డులలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భూముల విస్తీర్ణం, హద్దులు, యాజమాన్య వివరాలకు సంబంధించి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. కొన్ని సందర్భాలలో వాస్తవంగా ఉన్న భూమి కంటే రికార్డులలో ఎక్కువ విస్తీర్ణం నమోదవడం, భూమి ఎక్కువగా ఉన్నప్పటికీ రికార్డులలో తక్కువగా నమోదవడం, భూ ఆక్రమణలు, హద్దుల వివాదాలు, గ్రామాల సరిహద్దులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని. రీ-సర్వే ద్వారా ప్రతి భూమిని క్షేత్రస్థాయిలో కొలిచి, హద్దులను సాంకేతిక పరికరాల సహాయంతో వాస్తవ విస్తీర్ణాన్ని నిర్ధారించి సంబంధిత రికార్డులు, మ్యాపులను సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల సరిహద్దులలో ప్రభుత్వ భూములు, ఇతర భూముల ఆక్రమణలకు సంబంధించిన సమస్యలను రీ-సర్వే ద్వారా గుర్తించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రీ-సర్వే నిర్వహించే తేదీకి సంబంధించి భూయజమానులకు ముందుగానే నోటీసులు అందజేయడం జరుగుతుందని, భూముల కొలతలు నిర్వహించే తేదీకి కనీసం వారం రోజుల ముందే సమాచారం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నోటీసులో పేర్కొన్న తేదీన భూయజమానులు తప్పనిసరిగా తమ భూముల వద్ద అందుబాటులో ఉండాలని, వాస్తవ హద్దులను సర్వే సిబ్బందికి చూపించి, రికార్డులలో



నమోదైన విస్తీర్ణం, క్షేత్రస్థాయిలో ఉన్న విస్తీర్ణాన్ని పరిశీలించుకోవాలని తెలిపారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం ప్రతి భూమికి సంబంధించిన హద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలతో మ్యాపులు రూపొందిస్తామని, భవిష్యత్తులో భూముల క్రయవిక్రయాలు జరిగినప్పుడు సంబంధిత రికార్డులు, మ్యాపుల ఆధారంగా భూమి బదిలీ వివరాలను నమోదు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. తద్వారా భూముల హద్దుల విషయంలో తలెత్తే వివాదాలను తగ్గించడంతో పాటు, భూముల యాజమాన్య వివరాలను స్పష్టంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. భూముల రికార్డుల నిర్వహణ మరింత పారదర్శకంగా మారుతుందని తెలిపారు. భూయజమానుల సహకారం ఉంటే నిర్ణీత సమయంలో సర్వే పూర్తి చేసి, సంబంధిత మ్యాపులను సిద్ధం చేయడంతో పాటు, నిబంధనల ప్రకారం కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల జారీకి చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. జిల్లాలోని నెన్నెల మండలంలోని 2 గ్రామాలలో, తాండూరు మండలంలోని రాంపూర్ గ్రామంలో రీ-సర్వే నిర్వహించగా, సుమారు 95 శాతం వరకు సమస్యలు పరిష్కారమయ్యాయని, వారసత్వంగా వచ్చిన భూముల పంపకం, కుటుంబ సభ్యుల మధ్య భూముల వాటాల విషయంలో ఒప్పందాలు లేకపోవడం వంటి కొన్ని సమస్యలు మినహా, అనేక భూ వివాదాలను పరిష్కరించేందుకు రీ-సర్వే దోహదపడిందని తెలిపారు.

# అక్టోబర్ 21 నుంచి పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు ప్రారంభం




**ఆసిఫాబాద్, అక్టోబర్ 13 (జనంసాక్షి)** ఆసిఫాబాద్ జిల్లాలో పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుంచి పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ తెలిపారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న నిర్వహించే లిపోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే)లి సందర్భంగా జిల్లా పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్లో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించి,విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అక్టోబర్ 21 నుంచి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించే జాతీయ ఐక్యత దినోత్సవమైన అక్టోబర్ 31 వరకు పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వివిధ సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించుతామని తెలిపారు

**కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించనున్న కార్యక్రమాలు:**

**ఓపెన్ హౌస్ కార్యక్రమాలు:** పోలీసుల విధులు, త్యాగాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ప్రజల రక్షణలో పోలీసుల సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది.

**రక్తదాన శిబిరాలు:** పోలీస్ అమరవీరుల సంస్మరణార్థం రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరుగుతుంది.

**ర్యాలీలు:** పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించడం జరుగుతుంది.

**కొవ్వొత్తుల ర్యాలీలు:** అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించి వారికి నివాళులర్పించడం జరుగుతుంది.

అమరవీరుల కుటుంబాలకు పరామర్శ : పోలీస్ అమరవీరుల కుటుంబాల వద్దకు వెళ్లి,దేశం మరియు ప్రజల రక్షణ కోసం వారు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించడం జరుగుతుంది.

**వ్యాసరచన పోటీలు..(తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషలలో.**

**కేటగిరి - 1ఇంటర్మీడియట్ వరకు విద్యార్థిని విద్యార్థుల కోసం**

1. సైబర్ నేరాల నివారణలో పోలీసుల - పౌరుల పాత్ర.
2. డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర....విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు.**కేటగిరి -2 డిగ్రీ మరియు ఆపై చదువుతున్న విద్యార్థుల కోసం**సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర.తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర.

పోలీస్ అధికారులకు కేటగిరి -1 కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ స్థాయి వరకు ప్రజాస్వామ్య వ్యవవస్థలో ప్రజలు పోలీసుల నుండి ఎటువంటి సేవలను ఆశిస్తారు.పోలీసు అధికారుల జీవితాల్లో సోషల్ మీడియా పాత్ర - సోషల్ మీడియా కు బానిస కాకుండా ఉండటం మరియు వ్యక్తిగత మరియు సామాజిక ప్రయోజనాల కోసం దానిని సద్వినియోగం చేసుకోవటం ఎలా కేటగిరి - 2 ఎస్.ఐ మరియు పై స్థాయి అధికారులుపౌరుల మన్ననలు పొందటానికి పోలీసులు చేయవలసిన కృషి నెలస్థాయి పోలీసు వ్యవస్థ బలోపేతం చేయడం ఎలా ఈ వ్యాసరచన పోటీలను తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ భాషలలో నిర్వహించాలని, 500 పదాలకు మించకుండా వ్యాసరచనలో పాల్గొని, ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత లభిస్తుందని తెలియజేశారు. షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ పోటీలు:లి జిల్లా పరిధిలోని విద్యార్థినీ, విద్యార్థులు, యువత,ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించుతామని తెలిపారు పోలీసుల సేవలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పోలీసుల సేవలు, పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే ఇతర అంశాలపై ఫోటోలు, వీడియోలను రూపొందించవచ్చు. షార్ట్ వీడియోలు మూడు నిమిషాలకు మించకుండా రూపొందించాలి. ఉత్తమంగా నిలిచిన ఫోటోలు,వీడియోలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయబడతాయి. ఎంపికైన వారికి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తారు.పోటీల్లో పాల్గొనదలచిన వారు తమ ఫోటోలు, వీడియోలను అక్టోబర్ 24వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ ఐటీ కోర్ కోఆర్డినేటర్ 871-267-0527 కి అందజేయాలి. ఈ నెల 21 నుంచి 31వ తేదీ వరకు బహిరంగ ప్రదేశాల్లో పోలీస్ కళాబృందం ద్వారా అమరవీరుల త్యాగాలను వివరిస్తూ పాటల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రధాన కూడళ్ల వద్ద పోలీస్ అమరవీరుల బ్యానర్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దేశ రక్షణ,ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలను ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.